


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 62, పేజీలు - 08

ఆదివారం, జూన్ 30, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులు

**- అయినా దక్కని సానుభూతి.. కారణమేంటి ?**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఫిరాయింపుల రాజకీయం జోరు మీద ఉంది. రోజుకో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిపోతున్నారు. కేసీఆర్‌తో సమావేశం కోసం ఫామ్ హౌస్ కు వెళ్లిన వారు తర్వాతి రోజు వెళ్లి కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందే ప్రారంభమైన చేరికలు ఇప్పుడు జోరందుకుంటున్నాయి. ఇప్పటి వరకూ ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. మరికొంత మంది అదే దారిలో ఉన్నారు. సహజంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరడం అంటే సామాన్యమైన విషయం కాదు. కానీ అది ఎన్నికలకు ముందు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ అందుకే ఎక్కువ మంది ఆ పార్టీలో చేరికకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత పార్టీలో అసంతృప్తి ఎక్కువైనా సరే చేర్చుకుంటున్నారు కూడా. బీఆర్ఎస్ ను బలహీనం చేయడమే తన టార్గెట్ అని ఆయన చెప్పకనే చెబుతున్నారు. అంటే బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకునే వరకూ చేరికలు సాగుతూనే ఉంటాయని రేవంత్ చెబుతున్నట్లయింది.

**గగ్గోలు పెడుతున్న బీఆర్ఆర్**

కాంగ్రెస్ పార్టీ తమ ఎమ్మెల్యేలను ఆకర్షించడంపై భారత రాష్ట్ర సమితి విరుచుకుపడుతోంది. కాంగ్రెస్ ఎం చెప్పింది ఏం చేస్తుందని ప్రశ్నించడం ప్రారంభించారు. నిజానికి కాంగ్రెస్ పార్టీ పిరాయింపులకు వ్యతిరేకంగా విధానపరమైన నిర్ణయం తీసుకుంది. మేనిఫెస్టోలోనూ పెట్టారు. పాంచ్ న్యాయ్ - పచ్చీస్ గ్యారంటీల్లో ఫిరాయింపుల నిరోధకం కూడా ఒకటి. కానీ తెలంగాణలో మాత్రం పార్టీ ఫిరాయింపుల్ని ప్రోత్సహిస్తున్నారు. ఇక్కడ ఎవరికీ తెలియకుండా రేవంత్ రెడ్డి మాత్రమే ప్రోత్సహిస్తున్నారా అంటే అదేమీ లేదు హైకమాండ్ కూడా సపోర్టు చేస్తోంది. చేరికల విషయంలో సీనియర్లతో కోఆర్డినేట్ చేసుకోవాలని చెబుతోంది కానీ ఆపరేషన్ ఆకర్ష్ వద్దని మాత్రం చెప్పడం లేదు. దీంతో రేవంత్ రెడ్డి తన రాజకీయ చాతుర్యాన్ని అంతటా ప్రయోగిస్తున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని లాగేస్తున్నారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బీఆర్ఎస్

6లో ▶

## టీ20 ప్రపంచ కప్ విజేతగా టీమిండియా

**- 2వ సారి మెగా ట్రోఫీ కైవసం**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఐసీసీ ట్రోఫీ కోసం 11 ఏళ్లుగా కొనసాగుతున్న నిరీక్షణకు టీమిండియా తెరదించింది. బార్బడోస్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్ మ్యాచ్‌లో 7పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో 11 ఏళ్లుగా ట్రోఫీ కోసం చేస్తున్న పోరాటాన్ని ముగించింది. కోట్లాది మంది భారతీయులను ఆనందంలో ముంచెత్తింది. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో విజయం తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ, చివరి ఓవర్‌లో విజయం అందించిన హార్దిక్ పాండ్యా తీవ్ర

6లో ▶

## సీబీఐ జ్యుడీషియల్ కస్టడీకి కేజ్రీవాల్



**- అనుమతించిన కోర్టు**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు 14 రోజుల జ్యుడీషిల్ కస్టడీ విధించారు. సీబీఐ కేసుపై విచారణ జరిపిన రౌజ్ అవెన్యూ కోర్టు జులై 12వ తేదీ వరకూ కస్టడీలో ఉంచేందుకు అంగీకరించింది. లిక్కర్ స్కామ్ కేసులో మనీ లాండరింగ్‌కి సంబంధించి సీబీఐ విచారణ చేపడుతోంది. ఈ మేరకు 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ కావాలని కోర్టుని కోరింది. ఈ మేరకు కోర్టు

6లో ▶

## అమరావతి నిర్మాణంలో మరో అడుగు

**- గెజిట్ నోటిఫికేషన్ విడుదల**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో అడుగు ముందుకుపడింది. అమరావతిలో చేపట్టనున్న ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాల కోసం స్థలాన్ని నోటిఫై చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు నిర్మించనున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ కాంప్లెక్స్ ప్రాంతమైన 1,575 ఎకరాలను సీఆర్‌డీఏ నోటిఫై చేసింది. సీఆర్డీఏ చట్టం సెక్షన్ 39 ప్రకారం ఈ మేరకు బహిరంగ ప్రకటన విడుదల చేశారు. రాయపూడి, నేలపాడు, లింగాయపాలెం,

6లో ▶

## మండుటెండలో మీ కష్టాలు చూసి చలించా

**- పెన్షన్ దారులకు సీఎం చంద్రబాబు బహిరంగ లేఖ**

- జులై 1న పెరిగిన పెన్షన్‌లు అందజేయనున్న కూటమి ప్రభుత్వం
- తాడేపల్లి మండలం పెనుమాకలో పెన్షనర్ల ఇళ్లకు వెళ్లనున్న సీఎం చంద్రబాబు
- వారికి తన చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వృద్ధాప్య పెన్షన్లను భారీగా పెంచారు. అన్ని రకాల పెన్షన్లను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తానే స్వయంగా వెళ్లి పంపిణీ చేయాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయనున్నారు. ఏ లబ్దిదారుల ఇళ్లకు వెళతారన్నది అధికారికంగా ప్రకటించనున్నారు. తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో చంద్రబాబు పెన్షన్లను లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేసే అవకాశం ఉంది.

**లబ్దిదారులకు చంద్రబాబు**

**బహిరంగలేఖ**

ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ మేరకు పింఛన్ దారులకు శనివారం బహిరంగ లేఖ రాశారు. ఆర్థిక సమస్యలున్నా

6లో ▶

## డ్వాక్రా సంఘాలకు రేవంత్ సర్కారు శుభవార్త

- గ్రామీణ ప్రాంతాల్లో మీ-సేవా కేంద్రాలు ఏర్పాటు
- డ్వాక్రా సంఘాలకు స్త్రీనిధి ద్వారా రుణసాయం
- ఆగస్టు 15 నాటికి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో మీ సేవ కేంద్రాలను కూడా మహిళా సంఘాలకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ సేవ, మీ సేవ పేరుతో కేంద్రాలను మంజూరు చేస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో గ్రామీణ ప్రజలకు మీ సేవ ద్వారా ఆన్‌లైన్ సేవలు అందడంతో పాటు వాటి నిర్వహణ ద్వారా మహిళా సంఘాలు కూడా ఆర్థికంగా లాభం పొందనున్నాయి. ఆగస్టు 15 నాటికి వీటిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 4525 మీసేవ కేంద్రాలు ఉన్నాయి. అయితే వీటిలో మూడు వేల వరకు పట్టణ, నగర ప్రాంతాల్లోనే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో తక్కువగా ఉన్నాయి. పన్నెండు వేలకుపైగా పంచాయతీలు ఉంటే వెయ్యి గ్రామాల్లోనే మీ సేవ కేంద్రాలున్నాయి. ఈ సేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వల్ల చిన్న పనులకు కూడా ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది.

**గ్రామాల్లో మహిళా సంఘాలకు మీ సేవ కేంద్రాలు**

ఈ పరిస్థితిని గమనించిన తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు వీటిని కేటాయించాలని నిర్ణయించింది. గ్రామాల్లో మీ సేవ కేంద్రాలు పెట్టుకునేందుకు స్వయం సహాయ సంఘాలకు రెండున్నర లక్షల వరకూ రుణం మంజూరు చేయనున్నారు. ఈ ధనంతో ఈ సేవ కేంద్రాలకు అవసరమైన సాంకేతిక పరికరాలను కేటాయిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లోనే ఏర్పాటు చేస్తారు కాబట్టి ఆ కేంద్రాలకు అవసరమైన స్థలం కూడా ప్రభుత్వ భవనాలలోనే లభ్యతను బట్టి కేటాయించే అవకాశం ఉంది. ఇంటర్ పాసైన వారిని ఆపరేటర్లుగా పని

6లో ▶

## హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ అభివృద్ధి

**- ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లపై సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

- వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష
- హెరిటేజ్ సిటీగా తీర్చిదిద్దడానికి ప్రణాళిక రూపొందించాలని సూచన
- ఓఆర్ఆర్ నుంచి టెక్స్‌టైల్ పార్క్‌ను అనుసంధానించాలన్న సీఎం
- 2050 మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**వరంగల్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. హెలికాప్టర్‌లో గీసుకొండ మండలం శాయంపేటకు చేరుకున్న రేవంత్ రెడ్డికి మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణ పురోగతిని పరిశీలించారు. పార్క్ నిర్మాణం ఎక్కడి దాకా వచ్చిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనుల పై మంత్రులు, అధికారులకు సూచనలు చేశారు. వనమహోత్సవంలో భాగంగా మెగా టెక్స్‌టైల్ పార్కు ఆవరణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అధికారులు

6లో ▶

## పవర్ కమిషన్‌కు జగదీష్ రెడ్డి లేఖ

**- ఏ నష్టం జరగలేదని వెల్లడి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ కు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మెయిల్ ద్వారా లేఖ రాశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రాసిన లేఖపై వివరణ ఇచ్చారు. కమిషన్ చైర్మన్ జస్టిస్ నరసింహా రెడ్డి మీడియా సమావేశం పెట్టి లీకులు ఇవ్వడంపై లేఖ ద్వారా ఆయన అభ్యంతరం వ్యక్తం చేసినట్లు జగదీష్ రెడ్డి తెలిపారు. రాష్ట్రం విడిపోయిన సమయంలో తెలంగాణలో ఉన్న విద్యుత్ అవసరాలు, దక్షిణాది రాష్ట్రాల మధ్య నెలకొన్న పోటీ వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో నాటి ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుందన్నారు.

6లో ▶

## అంజన్న సన్నిధిలో అంజనాదేవి సుతుడు

**- కొండగట్టు అంజన్నను దర్శించుకున్న పవన్ కళ్యాణ్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేడు తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో ఉన్న సుప్రసిద్ధ కొండగట్టు అంజన్న పుణ్యక్షేత్రానికి విచ్చేశారు. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరిన పవన్ కల్యాణ్ మధ్యాహ్నం కొండగట్టు చేరుకున్నారు. ఆలయ వర్గాలు పవన్ కు సంప్రదాయరీతిలో స్వాగతం పలికాయి. అనంతరం, పవన్ ఇక్కడి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తన మొక్కులు చెల్లించుకున్నారు. జనసేనాని పవన్

6లో ▶



## కంటోన్మెంట్ ప్రజల ఏళ్లనాటి కల నెరవేరింది

**- కేంద్రం నుండి గ్రీన్ సిగ్నల్**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రజలకు కేంద్రం గుడ్ న్యూస్ వినిపించింది. కంటోన్మెంట్ ప్రాంత ప్రజలు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసిన కల ఎట్టకేలకు నెరవేరింది. రేవంత్ రెడ్డి సర్కార్ చొరవతో కంటోన్మెంట్ ఏరియాలో సామాన్య ప్రజలు నివసించే ప్రాంతాలను మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం చేయడానికి మొత్తానికి కేంద్ర రక్షణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయాన్ని తెలంగాణ కాంగ్రెస్ తన అధికారిక ట్విట్టర్ ద్వారా ప్రకటించింది. ట్వీట్‌తో పాటు కేంద్ర రక్షణ శాఖ విడుదల చేసిన గెజిట్‌ను కూడా జత చేసింది. కేంద్ర రక్షణ మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి పదే పదే చేసిన విజ్ఞప్తి ఫలించిందని తెలంగాణ కాంగ్రెస్ ట్వీట్‌లో రాసుకొచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మార్చి 6, 2024న సీఎస్ శాంతి కుమారి రాసిన లేఖకు కేంద్రం సానుకూలంగా స్పందించి కంటోన్మెంట్‌పై

6లో ▶

# చంద్రబాబును ఇరుకున పెడుతున్న నితీశ్

## - పదే పదే కేంద్రం ముందు ప్రత్యేక హోదా డిమాండ్, ఏం జరుగుతుందో?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** కేంద్రంలోని ఎన్డీయే సర్కారులో కీలక భాగస్వామిగా ఉన్న జేడీయూ అధినేత, బీహార్ సీఎం నితీశ్ కుమార్ తాజాగా కేంద్రానికి గట్టి మెలిక పెట్టారు. బీహార్‌కు ప్రత్యేక హోదా కోరుతూ జనతాదళ్ (యునైటెడ్) జాతీయ కార్యవర్గ సమావేశంలో శనివారం తీర్మానించారు. రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ లేదా ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని తీసుకొచ్చిన తీర్మానాన్ని ఆ పార్టీ ఆమోదించింది. అలాగే, ప్రశ్నపత్రాల లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేసింది. భవిష్యత్తులో జరిగే పరీక్షల్లో అక్రమాలు నివారించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక, కఠిన చట్టం చేయాలని తీర్మానించింది. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి నెల రోజులైనా కాకముందే తమ డిమాండ్లను నితీశ్ కుమార్ మోదీ సర్కారు ముందు ఉంచుతున్నారు. అయితే, ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇవ్వడం కుదరదని గతంలోనే కేంద్ర పెద్దలు స్పష్టం చేసిన క్రమంలో మళ్లీ నితీశ్ ప్రత్యేక హోదా అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంలో కీలకంగా ఉన్న ఆయన డిమాండ్‌పై ఇప్పుడు మోదీ సర్కారు ఎలా స్పందిస్తుందో అనేది ఉత్కంఠగా మారింది.

### - మూడో అతి పెద్ద పార్టీగా..

బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ఆ రాష్ట్ర కేబినెట్ గతేడాది ఓ తీర్మానాన్ని నవంబరులో ఆమోదించింది. అయితే, అప్పటికీ నితీశ్ కుమార్ ఆర్జేడీ, కాంగ్రెస్ మద్దతుతో ఏర్పాటైన సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. ఈ ఏడాది జనవరిలో ఈ కూటమి నుంచి వైదొలగిన సీఎం మళ్లీ బీజేపీ గూటికి చేరారు. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటులో 12 మంది సభ్యుల బలంతో కూటమిలో మూడో అతి పెద్ద పార్టీగా జేడీయూ అవతరించింది. ఈ క్రమంలోనే 'ప్రత్యేక హోదా' అంశాన్ని లేవనెత్తడంపై అంతటా ప్రాధాన్యత సంతరించుకుంది. 'బీహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ కొత్తదేమీ కాదు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం, సవాళ్లు, సమస్యలను పరిష్కరించడంతో ఇది కీలక దశ' అని జేడీయూ సీనియర్ నేత ఒకరు వెల్లడించారు. అటు, ఇదే సమావేశంలో పార్టీ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా సీనియర్ నేత సంజర్ఝాను ఎన్నుకొన్నారు.

### - ఏపీ సీఎం చంద్రబాబుపై ఒత్తిడి.?

2014లో ప్రత్యేక రాష్ట్రం విభజన సమయంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఏపీకి ప్రత్యేక హోదా కల్పించాలని విభజన తీర్మానంలో పొందుపరిచింది. అయితే, ఆ తర్వాత నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు ప్రత్యేక హోదా ఇవ్వలేదు. కాగా, దేశంలో ప్రత్యేక హోదా సాధనకు ఏపీ, బిహార్ రాష్ట్రాలు ఎదురు చూస్తున్నాయి. గతంలో కేంద్రంలో ఎన్డీయే కూటమిలో బీజేపీకి సొంతంగా బలం ఉండడంతో ఈ డిమాండ్లపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ, ఇప్పుడు కేంద్రంలోని ఎన్డీయే సర్కారు మిత్రపక్షాలపై ఆధారపడి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కూటమిలో ఏపీ నుంచి టీడీపీ, బీహార్ నుంచి జేడీయూలు కీలకంగా ఉన్నాయి. ఈ క్రమంలోనే మరోసారి ప్రత్యేక హోదా డిమాండ్‌ను నితీశ్ కేంద్రం ముందు ఉంచినట్లు తెలుస్తోంది. మరి ఈ డిమాండ్‌పై కేంద్రం ఎలా స్పందిస్తుందో చూడాలి. ఇదే సమయంలో ఏపీకి ప్రత్యేక హోదా విషయంలోనూ సీఎం చంద్రబాబుపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది.

కేంద్రంలోని ఎన్డీయే కూటమి సర్కారులో ఆయన కూడా కీలకంగా వ్యవహరిస్తుండడంతో ఈసారి రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించాలనే డిమాండ్ ఆయనపై మళ్లీ బలంగా వచ్చే అవకాశం ఉంది. ప్రతిపక్షాలు ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయనపై ఒత్తిడి పెంచే ఛాన్స్ ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఘనంగా పదవి విరమణ కార్యక్రమం






ఖైరతాబాద్ (ప్రశ్నాన్యూస్) ఖైరతాబాద్ డి.సి.ఎచ్.ఎస్ ఫార్మసీ సూపర్ వైజర్ బిల్ల భాస్కర్ పదవీ విరమణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని డి.సి.హెచ్.ఎస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఖైరతాబాద్ డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ సునీత మాట్లాడుతు గత 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు తన అమూల్యమైన సేవలు అందించిన బిల్ల భాస్కర్ తన సర్వీస్ లో ఎలాంటి రిమార్కులు లేకుండా పదవీ విరమణ చేయడం గొప్ప విషయమని, తన శేష జీవితం ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో ఉండాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ కళ్యాణి బాయి, డాక్టర్. రాజేంద్రనాథ్, జేఏసి చైర్మెన్. డాక్టర్ వినయ్ కుమార్, జేఏసీ కన్వీనర్ సోమ మల్లన్న, కోచైర్మెన్. డాక్టర్ రావుఫ్, ఫార్మసిస్ట్. వీరేశ్ బాబు, ఫార్మసిస్ట్ యూనియన్ నాయకులు, జేఏసీ నాయకులు, పదవీ విరమణ చేస్తున్న బిల్ల భాస్కర్ కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# రోడ్డు కబ్జా సొంతంగా డివైడర్లు ఏర్పాటు

## - నిత్యం అటు నుండి వెళ్లే ట్రాఫిక్ పోలీసులకు కనపడక పోవడం విడ్డూరం

## - యూటర్న్ కావడంతో డివైడర్ వల్ల ఇబ్బందులు



కాప్రా (ప్రశ్న న్యూస్) అసలే అంతంత మాత్రం రోడ్లు అందులో కబ్జాలు తో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది. మౌలాలి నుండి ఈసీఐఎల్ వెళ్లే దారిలో ఏఎంఆర్ ప్లానెట్ ముందు రోడ్డును కబ్జా చేస్తూ ప్లాస్టిక్ డివైడర్లు ఏర్పాటు చేసి తాడుతో కట్టడంతో అక్కడి నుండి వెళ్లే వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దానికి తోడు ట్రాఫిక్ చౌరస్తా కావడంతో అక్కడే యూ టర్న్ ఉంది దానితో యూటర్న్ చేసే వాహనాదారులకు డివైడర్లు అడ్డంగా రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. థియేటర్ యజమానులు రోడ్డున కబ్జా చేసి ప్లాస్టిక్ డివైడర్లు ఏర్పాటు చేసుకున్న నిత్యం అటు నుండి తిరిగే ట్రాఫిక్ పోలీసులు ఇప్పటివరకు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రోడ్డుని కబ్జా చేసి వాహనా దారులకు ఇబ్బంది కలిగిస్తున్న ఇప్పటివరకు పోలీసులు



స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ యూటర్న్ తో నిత్యం ట్రాఫిక్కు ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే ట్రాఫిక్ పోలీసులు



స్పందించి సినీ థియేటర్ యజమానులు ఏర్పాటు చేసిన డివైడర్లను తొలగించి వాహనాదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పోలీసులు స్పందించాలని వాహనాదారులు స్థానికులు కోరుతున్నారు.

# జాతీయ పనుల సదస్సు పాల్గొన్న మంథని వాసి

## రంగి నగేష్ ఆధ్వర్యంలో పాల్గొన్న ప్రతినిధుల బృందం

మంథని ( ప్రశ్న న్యూస్) తమిళనాడు రాష్ట్రంలో శనివారం జరిగిన జాతీయ పరిమళ సదస్సులో మంథని వాస్తవ్యులు రంగి నగేష్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం పాల్గొన్నారు. నమ్మకల్ ఈరోడ్ నందు జరిగిన జాతీయ పన్నుల సదస్సులో తెలంగాణ ప్రతినిధులుగా పాల్గొన్నవారు రాష్ట్రంలో పన్నుల విధానంపై తీసుకోవాల్సిన చర్చపై వారి అభిప్రాయాలు వెలిబుచ్చారు. ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు సంబంధించిన 53వ జీఎస్టీ కౌన్సిల్ లోని పలు నిర్ణయాలపై ఈ సదస్సు నిర్వహించారు. దక్షిణ భారత పన్ను సలహాదారుల ఫెడరేషన్ సంఘం చైర్మన్ రామరాజు శ్రీనివాస్ అలాగే దక్షిణ భారత రాష్ట్రాల పాలకమండలి సభ్యులు హాజరైనారు.




## క్రీస్తు సంఘం నూతన చర్చ్ నీ ప్రాణం మించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేంద్ర యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో సర్వమత సమప్రాయాన్నితకు కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప బ్లాక్ 33 వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్రీస్తు సంఘం చర్చ్ ను శనివారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పాస్టర్ వందన్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఆ కరుణామయుడు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ వందన్ కుమార్, మెషిక్, మూర్తి, చిట్టిబాబు, సతీష్, జమ్మయ్య, మహేష్, జయమ్మ, రాజు, రామకృష్ణ, రాజు, ఆనంద్, శ్రీరాములు, ధీరజ్, సందీప్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన భరతనాట్య నృత్య ప్రదర్శన



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఒడిసి,భరతనాట్యం నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. బెంగళూరు నందికి చెందిన భరతనాట్య గురువర్యులు ప్రతిభ రామస్వామి వారి శిష్య బృందం ప్రదర్శించిన కళారూపాలు అందులో భాగంగా భరతనాట్య ప్రదర్శన,ఆనంద నర్తన గణపతిమ్,త్రిమూర్తి అంజలి, నటనవాడినల్,దేవీస్తుతి, మహాదేవ కాంచీపురాధీశ్వర, సప్తస్వర,వర్ణం తదితర అంశాలను అవంతిక, ధన్య, పూజ, సంజన,శ్రావ్య లు ప్రదర్శించి మెప్పించారు. కోల్కతా నుడి విచ్చేసిన ఒడిసి నృత్య కళాకారిణి ఆత్రేయీ దత్త,ఒడిసి నృత్య ప్రదర్శనలో మంగళాచరణ్, మధురాష్టకం, మోక్ష అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

## గ్రామకంఠం ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ విలువ పెంచొద్దు

### - ఎమ్మెల్యేకు కోల రవిందర్ ముదిరాజ్ విజ్ఞప్తి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) గ్రామకంఠంలో ఉన్న ఇళ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ విలువ పెంచవద్దని కోరుతూ సామాజిక కార్యకర్త కోల రవిందర్ ముదిరాజ్ శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఒక విజ్ఞప్తి లేఖను అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆయా గ్రామాల ప్రజలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా మరణించిన తాతలు, తండ్రుల పేరున ఇంటి పన్నులు చెల్లిస్తున్నా గానీ ఆ స్థలంలో నిర్మాణాలు చేపట్టాలంటే జి. హెచ్.ఎం.సి, శివారు ప్రాంతాలలో పురపాలక సంఘం నిర్మాణాలకు అనుమతులు ఇవ్వరని, తహసీల్దార్‌లు గ్రామకంఠం ధృవీకరణ పత్రాలు, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదని ఎమ్మెల్యేకు వివరించినట్లు రవిందర్ ముదిరాజ్ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకులు ఋణాలు ఇవ్వవని, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ చేయరని, ప్రైవేటు అప్పులు తీసుకుని లేదా ఉన్న నాలుగైదు గుంటల భూమి అమ్ముకుని ఇళ్లు నిర్మించుకుంటే జిహెచ్.ఎం.సి. అధికారులు 100 శాతం ఇంటి పన్ను అధికంగా వేస్తున్నారని పేర్కొన్నారు. కావున సంబంధిత రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించి గ్రామాల ప్రజలకు మేలు చేయాలని ప్రజల తరపున ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కోరినట్లు కోల రవిందర్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కిషన్‌రావు, బుచ్చిరెడ్డిలు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు చేసిన ఎంపీడీవో



పోలవరం (ప్రశ్న న్యూస్) పోలవరంలో సచివాలయాల పరిసలను పోలవరం మండలంలోని పలు సచివాలయం ఎంపీడీవో శ్రీను తస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఉద్యోగా నిర్వసులను పరిశీలించారు ఈ సందర్భంగా సచివాలయం సిబ్బందికి పలువు సూచనలు చేశారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతుల వెంటనే స్పందించి వీలైనంత త్వరగా సమస్యలు తీర్చాలన్నారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాం.

**- మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి.**





మంథని ( ప్రశ్న న్యూస్)మంథని మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తెలియజేస్తే ఆ సమస్యలను పరిష్కరించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని మంథని మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి తెలిపారు. స్థానిక చైతన్యపురి కాలనీలో చిన్న వర్షాలకే రోడ్లపై నీరు నిల్వ ఉండడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు జరుగుతున్నాయని అక్కడి ప్రజలు స్థానిక కౌన్సిలర్ ద్వారా మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకురావడంతో కమిషనర్ తో కలిసి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. స్థానిక ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ మున్సిపల్ చైర్మన్ వినతి పత్రం సైతం అందించారు.స్పందించిన మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి జెసిబి సహాయంతో రోడ్డుపై నిలిచి ఉన్న నీటిని డ్రైనేజీలకు మరలించారు.రానున్న రోజుల్లో మంథని మున్సిపల్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు గారి సహకారంతో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అందుకోసం ప్రత్యేక ప్రణాళికలను సైతం సిద్ధం చేసి మంత్రి గారి ఆమోదం కోసం చూస్తున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు నేరుగా తమ సమస్యలను చెప్పుకోవడానికి హెల్ప్ లైన్ నెంబర్లను సైతం ఏర్పాటు చేశామని వాటి ద్వారా తమ సమస్యను తెలుపవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తో పాటు స్థానిక కౌన్సిలర్ గుండా విజయలక్ష్మి పాపారావు. 8వ వార్డు కౌన్సిలర్ కొట్టే పద్మ రమేష్ లతోపాటు కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు జిల్లాల నేతల ఆశలపై నీళ్లు

**హైదరాబాద్ :** తెలంగాణ మంత్రి వర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. కేవలం పన్నెండు మంది మంత్రులు మాత్రమే ఉన్నారు. కీలక మంత్రిత్వ శాఖలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరే ఉన్నాయి. అంతే కాదు పదేళ్లుగా పార్టీ కోసం పోరాడి ఎమ్మెల్యేలుగా గెలిచిన సీనియర్ నేతలు మంత్రి పదవుల కోసం ఆరాటంగా ఎదరు చూస్తున్నారు. ఇలాంటి వారందరికీ పార్టీ అధినాయకత్వం లోక్ సభ ఎన్నికల డెడ్ లైన్ పెట్టింది. మంచి ఫలితాలు సాధిస్తే మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని ఆశ కల్పించారు. దీంతో అందరూ శ్రమపడ్డారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే అభ్యర్థిగా రేవంత్ రెడ్డి సన్నిహితుడుగా పేరు తెచ్చుకున్న సామల కిరణ్ కుమార్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చినా దగ్గరుండి గెలిపించుకుని వచ్చారు. మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని ఆయన గట్టిగా పట్టుబడుతున్నారు. ఇలాంటి ఆశావహులంతా ఆశగా ఎదురు చూస్తున్న వేళ రేవంత్ రెడ్డి ఢిల్లీలో అసలు విషయం చల్లగా చెప్పారు. అసలు మంత్రివర్గంలో ఖాళీలు లేవని తేల్చేశారు. ఇలా ఎందుకు చెప్పాల్సి వచ్చిందన్నదానిపై ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే విస్తృత చర్చ జరుగుతోంది. తెలంగాణలో మొత్తం శాసనసభ్యుల సంఖ్య 119. ఇందులో పదిహేను శాతం మందికి మాత్రమే మంత్రులుగా ఉండేందుకు అవకాశం ఉంది. అంటే ముఖ్యమంత్రి సహా పద్దెనిమిది మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మరో పదకొండు మంది ప్రమాణం చేశారు. అంటే పన్నెండు మంది ప్రమాణం చేశారు. మరో ఆరు ఖాళీలు ఉన్నాయి. సామాజికవర్గాల ప్రకారం చూస్తే పన్నెండు మందిలో ముఖ్యమంత్రితో సహా నలుగురు రెడ్లకు చోటు లభించింది. మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పదవులు పొందారు. ఎస్సీల్లో మాల సామాజిక వర్గానికి చెందిన భట్టి విక్రమార్కకు డిప్యూటీ పదవి లభించింది. మరో మాదిగ సామాజిక వర్గానికి చెందిన దామోదర రాజనర్సింహాకు మంత్రి లభించింది. ఎస్టీల్లో ఆదివాసీ వర్గం నుంచి సీనియర్ అయిన ధనసరి అనసూయ ఆలియాస్ సీతక్కకు కేబినెట్‌లో చోటు లభించింది. బీసీల్లో గౌడ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్, పద్మశాలి వర్గానికి చెందిన కొండా సురేఖకు చోటు దక్కింది. బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కమ్మ సామాజికవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు, వెలమ సామాజిక వర్గం నుంచి జూపల్లి కృష్ణారావు ప్రమాణస్వీకారం చేశారు. మంత్రివర్గంలో ఆరుగురు ఓసీలు ఉంటే...బీసీలు ఇద్దరు, ఎస్సీలు ఇద్దరు, గిరిజనులు ఒకరు ఉన్నారు. మంత్రి పదవులు ప్రతి జిల్లాకు ఉండేలా చూసుకుంటారు. తెలంగాణలో జిల్లాలు ఎక్కువ కాబట్టి ఉమ్మడి జిల్లాలకు అయినా కనీసం ఒక్కరైనా మంత్రి పదవి ఉండేల చూసుకుంటారు.కానీ ఈ విషయంలో రేవంత్ రెడ్డి సమన్యాయం చేయలేకపోయారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలకు కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ జిల్లాల నుంచి పలువురు నేతలు ఎమ్మెల్యేలుగా గెలుపొందినప్పటికీ...సామాజిక సమీకరణాల భాగంగా పరిగణలోకి తీసుకోలేదని తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేతలు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్‌స్వామి, మాజీ మంత్రి గడ్డం వినోద్, ప్రేమ్‌సాగర్‌రావు కేబినెట్‌లో చోటు ఆశిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి, బోధన్ నుంచి గెలుపొందిన సుదర్శన్‌రెడ్డి కూడా మంత్రివర్గంలోకి తీసుకుంటారని ఎదురు చూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సీనియర్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి...కేబినెట్‌లో అవకాశం లభిస్తుందని ఆశించారు. వీరికి కూడా అమాత్య పదవి దక్కలేదు. హైదరాబాద్‌లో ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందలేదు. దీంతో పార్టీలో చేరిన దానం నాగేందర్ మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు. అదే సమయంలో ఖమ్మం జిల్లాకు మూడు, కరీంనగర్, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు రెండేసి పదవులు దక్కాయి. మంత్రి పదవుల కోసం రేవంత్ రెడ్డితో పాటు హైకమాండ్ పైనా తీవ్ర ఒత్తిడి ఉంది. కనీసం నాలుగైదు స్థానాలను భర్తీ చేసి ఒక్క దాన్ని ఖాళీగా ఉంచాలనుకున్నారు. ఈ మేరకు జాబితా సిద్ధం చేసి కాంగ్రెస్ వద్దకు రేవంత్ రెడ్డి తీసుకెళ్లారని ప్రచారం జరుగుతోంది. కొత్తగా చేర్చుకున్న వారిలో ఒకరిద్దరికి మంత్రి పదవులు ఇచ్చేందుకు రేవంత్ సిద్ధమయ్యారని భావిస్తున్నారు. అయితే హైకమాండ్ దీనికి అంగీకరించలేదని తెలుస్తోంది. అదే సమయంలో మంత్రి పదవుల విషయంలో తమ సిఫారసులు చూడాలని భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వాళ్లు కూడా కొన్ని పేర్లను హైకమాండ్ కు ఇచ్చారు. ఆ పేర్లు.. రేవంత్ రెడ్డి ఇచ్చిన పేర్లు వేర్వేరు. వాటిలో పేర్లను ఖరారు చేస్తే వర్గ పోరాటం మరింత పెరుగుతుందన్న ఆందోళనతో కాంగ్రెస్ పార్టీ ఏకాభిప్రాయానికి రావాలని ముఖ్యమంత్రితో పాటు ఇతర నేతలకు సహాలిచ్చినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని పార్టీలో చేర్చుకోవడమే కాదు.. వారికి మంత్రి పదవులు కూడా ఇ?సతే పార్టీలో తిరుగుబాటు వస్తుందని.. పార్టీని నమ్ముకున్న వారికి అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ సహజంగానే వినిపిస్తోంది. అదే సమయంలో భర్తీచేయాల్సిన పదవులు ఆరే ఉన్నాయి. కానీ ఆశించేవారు అంత కంటే ఎక్కువ ఉన్నారు. ఎవరికి ఇచ్చి ఎవరికి ఇవ్వకపోయినా మిగిలిన వాళ్లు అసంతృప్తికి గురవుతారు. మామూలుగా అయితే పార్టీని నమ్ముకున్న వారికి పదవులు ఇచ్చి.. సామాజిక సమీకరణాలు కుదరని వారికి ఎలాగోలా సర్ది చెప్పుకుని రేవంత్ బయటపడేవారు. కానీ బీఆర్ఎస్‌ను బలహీనం చేయాలన్న లక్ష్యంతో ఆపరేషన్ ఆకర్ష్ ను ప్రయోగించి బీఆర్ఎస్ పార్టీ నేతల్ని చేర్చుకుంటూండటంతో కొత్త తలనొప్పులు వస్తున్నాయి. హైదరాబాద్ కు మంత్రి ఉండాలంటే.. ఇప్పుడు దానం నాగేందర్ తో ప్రమాణం చేయించాలి.

ఎంపీగా ఓడిపోతే ఆయనకు పదవి ఇస్తామని హామీ ఇచ్చారన్న ప్రచారం ముందు నుంచీ జరుగుతోంది. ఆయనకు పదవి ఇస్తే ఇతర కాంగ్రెస్ నేతలు ఫైర్ అవుతారు. అలాగే మరికొంత మందినేతల చేరికపైనా పార్టీలో అసంతృప్తి ఉంది. అన్నీ కలిపి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా మారుతూండంతోనే ఆయన మంత్రివర్గ విస్తరణ విషయాన్ని తాత్కలికంగా పక్కకు పెట్టేశారని అంటున్నారు. అయితే.. ఈ పదవుల కోసం ఎప్పుడూ ఒత్తిడి ఉంటూనే ఉంటుంది. రేవంత్ పరిష్కరిం చుకోలేని సమస్యగా దీన్ని పక్కన పెట్టేస్తే అంతకంతకూ పెరుగుతూనే ఉంటుందన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది.

## కాంగ్రెస్ సీనియర్ నేత డి. శ్రీనివాస్ మృతికి సీఎం చంద్రబాబు నాయుడు సంతాపం

**అమరావతి** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, ఉమ్మడి రాష్ట్ర పిసిసి మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మృతికి సీఎం నారా చంద్రబాబు నాయడు సంతాపం తెలిపారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న డి. శ్రీనివాస్ మంత్రిగా, ఎంపిగా తనదైన ముద్ర వేశారని చంద్రబాబు అన్నారు. ఆయన మరణంగ్ర్భాంతిని కలిగించిందని అన్నారు. శ్రీనివాస్ ఎప్పుడూ హూందాగా రాజకీయాలు చేసేవారని....తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని అన్నారు. డి.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు ప్రార్థించారు.

## ఎమ్మెల్యే మాగంటికి చేదు అనుభవం

**హైదరాబాద్** జుబిలి హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కు చేదు అనుభవం ఎదురయింది. శనివారం ఈ రొజు ఖైరతాబాదు మండల రెవిన్యూ కార్యలయంలో కల్యాణ లక్ష్మి మరియు షాదిముబారక్ చెక్కూ పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే అనుచరులతో కలిసి వచ్చారు. తరువాత అక్కడ వ్యవహరం రసాభాసగా మారడంతో ఆఫీసునుండి వెళ్లిపోయారు. అనంతరం లబ్దిదారులని చూసిన రెహత్ నగర్ డివిజన్ కార్పొరేటర్, సి ఎన్ రెడ్డి మరియు బొరబండ కార్పొరేటర్ సతిమని హబీబా సుల్తాన లు చెక్కులు పంపిణి చెసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రెవిన్యూ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గోన్నారు.

## వ్యక్తి దారుణ హత్య

**మేడ్చల్** జగద్గిరిగుట్ట పోలీస్ పరిధి స్టేషన్ వేంకటేశ్వర నగర్ లో దారుణ హత్య జరిగింది. అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న అనిల్(40) అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి చంపారు.మృతదేహానని పోలీసులు సూరారం మల్లారెడ్డి హాస్పిటల్ కి తరలించారు. హత్యకు కారణం అక్రమ సంబంధమే నని భావిస్తున్నారు

## కొడుకు కోసం.. ఆటో నడుపుతున్న 55 ఏళ్ల కన్న తల్లి



**కరీంనగర్** మనవళ్లు, మనవరాళ్లతో ఉండాల్సిన సమయంలో జీవనోపాధికోసం ఆటో నడుపుతూ తన జీవితాన్ని కొనసాగిస్తుంది కరీంనగర్ జిల్లా కొత్తపెల్లికి చెందిన ఉమా, తన భర్త కాలం చేయడంతో భర్త వృత్తినే తన వృత్తిగా మలుచుకుంది. 55 ఏళ్ళ వయసులో కూడా ప్రతిరోజు ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తుంది. ఆటోలు ఎక్కువ కావడంతో గిరాకీ తక్కువగా అవుతుందన్నారు. బిడ్డకు, కొడుకుకు పెళ్ళై పిల్లలు ఉన్నారని తెలిపింది. కొడుకు కిడ్నీలు ఖరాబ్ అవడంతో అటు నడుపుకుంటున్నానని కన్నీటి పర్యంతమైంది.

## మాజీమంత్రి, పిసిసి మాజీ అధ్యక్షులు డి. శ్రీనివాస్ మరణం బాధాకరం

**- మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్** మాజీమంత్రి, పిసిసి మాజీ అధ్యక్షులు డి. శ్రీనివాస్ మరణం బాధాకరమని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బంజారాహిల్స్ లోని నివాసంలో డి. శ్రీనివాస్ పార్థీవదేహం వద్ద నివాళులు అర్పించార. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## వరస హత్యలతో బెంబేలెత్తున్న హైదరాబాద్ నగరం

- చాదర్ ఘాట్ పీ ఎస్ కు కూత వేటు దూరంలో అర్ధరాత్రి రౌడీ షీటర్ దారుణ హత్య.

**హైదరాబాద్** పాతబస్తీ చాదర్ ఘాట్ పరిధి చాదర్ ఘాట్ పీ ఎస్ కు కూత వేటు దూరంలో అర్ధరాత్రి మలక్ పేట మెట్రో స్టేషన్ మెట్ల వద్ద రెయిన్ బజార్ కు చెందిన సయ్యద్ నజఫ్ అలీ అనే రౌడీ షీటర్ దారుణ హత్య.మృతుడు నజఫ్ అలీ పాతబస్తీలోని మీర్ చౌక్,రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్స్ రౌడీ షీటర్ అని పోలీసులు తెలిపారు. నజఫ్ అలీ పై 3 మర్డర్ కేసులు ఉన్నా...2021 నుంచి ఎలాంటి క్రిమినల్ ఆక్టివిటీ లేదని తెలుస్తుంది. నజఫ్ అలీ పై గుర్తు తెలియని వ్యక్తులు చదార్ ఘాట్ లోని మలక్ పేట మెట్రో వద్ద దగ్గర కత్తులతో దాడి చేసి హత్య చేశారు.నగరంలో జరుగుతున్న హత్యల నేపథ్యంలో ఓ రెండు రోజులు మాత్రమే తూతూ మంత్రంగా నగరంలో హడావుడి చేసిన పోలీసులు.అదే రీతిలో హత్య జరడం తో మరోమారు పోలీసు వ్యవస్థ ఉలిక్కిపడింది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసు ఉన్నత అధికారులు డీసీపీ స్నేహ మెహ్రా, ఏసీపీ మలక్ పేట శ్యామ్ బాబు.డాగ్ స్క్వాడ్,క్లూస్ టీమ్ తో క్లూస్ సేకరించి, మృతదేహన్ని ఉస్మానియా మార్చురీ కి తరలించిన చాదర్ ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం

**మేడ్చల్** మేడ్చల్ జిల్లా షామీర్పేట్ మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు జనసేన కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. శనివారం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్లే దారి లోతుర్కపల్లి గ్రామం వద్ద అభిమానులకు కార్యకర్తలకు పవన్ కళ్యాణ్ అభివడం చేశారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణలో జనసేన కార్యకర్తలకు అభిమానులకు ఉద్యమకారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి పార్టీ జనసేన పార్టీ కలిసి పని చేస్తాయని అన్నారు. తెలంగాణలో జనసేన కార్యకర్తలకు అభిమానులకు ఉద్యమకారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలంగాణలో అంతా అమ్మదయానే

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి సూపర్ పవర్‌పై పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. ఇన్‌చార్జిగా పార్టీ వ్యవహారాలన్నీ ఆమె కనుసన్నల్లో జరుగుతున్నట్లే? ప్రభుత్వంలోనూ ఆమె జోక్యం చేసుకోవడంపై స్వపక్షం నుంచే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పార్టీలో నయా పవర్ సెంటర్‌గా మారిన దీప్‌దాస్ మున్షీ మెప్పు కోసం నేతలంతా పడరాని పాట్లు పడుతున్నారు. ఆమె అనుగ్రహం ఉంటే చాలు పనులన్ని ఇట్టే చక్క బెట్టుకోవచ్చని నేతలు పోటీ పడుతున్నారని చెబుతున్నారు. కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం పార్టీ హైకమాండ్ ప్రతీ రాష్ట్రానికి ఇన్‌చార్జ్‌లను, సహ ఇన్‌చార్జ్‌లను నియమిస్తుంటుంది. ఇలా నియమించిన ఇన్‌చార్జ్‌లే రాష్ట్ర వ్యవహారాలను పార్టీ అధిష్టానానికి చేరవేస్తుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే పార్టీ అధిష్టానానికి ఇన్‌చార్జులే కళ్లు, చెవులు అన్న మాట. ఇన్‌చార్జ్‌లు చెప్పిందే పార్టీ అధిష్టానం వద్ద చెల్లుబాటు అవుతుంది. అందుకే వారికి అంత ప్రియారిటీ ఉంటుంది. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో ఇన్‌చార్జి అధికారాలు చాలానే ఉంటాయి. పార్టీ వ్యవహారాల విషయంలో ఇన్‌చార్జ్ మాటకే ఎక్కువ విలువ ఉంటుందని టాక్. దీన్ని అదునుగా చేసుకొని తెలంగాణ ఇన్‌చార్జిగా దీపాదాస్ మున్షి చక్రం తిప్పుతున్నారని ప్రచారం జరుగుతోంది.రాష్ట్రంలో పార్టీ, ప్రభుత్వ పరంగా ఏ పని జరగాలన్నా ఇన్‌చార్జి అనుగ్రహం ఉంటే ఇట్టే జరిగిపోతున్నాయంటున్నారు. పార్టీలో తనకు అనుకూలంగా ఉన్న వారి పనులు చకచక జరిగేలా దీపాదాస్ మున్షీ సహకరిస్తున్నారని, ఆమెకు నచ్చకపోతే కొర్రీలు విధిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల ఎంపికపైనా ఆమె జోక్యం చేసుకున్నారని తెలుస్తోంది. దీప్‌దాస్ మున్షీ మరో పవర్ సెంటర్‌గా మారుతున్నా, రాష్ట్రంలోని ముఖ్యనేతలు సైతం ఏమీ అనలేక మౌనంగా ఉండిపోతున్నారని చెబుతున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కొందరికి పట్టుబట్టి టికెట్లు ఇప్పించారంటే అధిష్టానంలో ఆమె పరపతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని అంటున్నారు. ఇక ప్రభుత్వపరంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు సైతం దీపాదాస్ డీల్ చేసి, పరిష్కరించారని అంటున్నారు.వాస్తవానికి దీపాదాస్ మున్షికి తెలంగాణ ఇన్‌చార్జిగా పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించలేదు. కేరళ కాంగ్రెస్‌కు కూడా దీప్‌దాస్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ఇన్‌చార్జిగా మాణిక్‌రావు ఠాక్రేను తప్పించిన తర్వాత.. దీపాదాస్‌కు తెలంగాణ బాధ్యతలు అప్పగించారు. అప్పటి నుంచి ఆమె కేరళ రాష్ట్రాన్ని పట్టించుకోకుండా.. కేవలం తెలంగాణలోనే మకాం పెట్టారు. జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా ఇల్లు తీసుకొని ఇక్కడే ఉంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చిన దీప్‌దాస్ మున్షి, ఇప్పుడు ప్రతి విషయంలో జోక్యం చేసుకుంటుండటంతో పార్టీలోనే విమర్శలను ఎదుర్కొంటున్నారు.పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రభుత్వం నామినేట్ పోస్టులను భర్తీ చేయాలని భావించింది. ఆ విషయంలో దీప్‌దాస్ మున్షి జోక్యం చేసుకోవడం వల్ల పదవుల భర్తీ ఇప్పటికీ కొలిక్కి రాలేదంటున్నారు. కేబినేట్ విస్తరణ, పీసీసీ కొత్త అధ్యక్షుడి విషయంలో ఆమె ఆశీస్సులు ఉంటే పనవుతుందని? నేతలంతా ఆమె చుట్టే ప్రదర్శనలు చేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ఓ మంత్రి సైతం ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ఆశీస్సుల కోసం ఎక్కువగా ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు. ఇటీవల కొన్ని వివాదాల్లో చిక్కుకున్న మంత్రి.. అధిష్టానం అండ కోసం ఇన్‌చార్జితో ఎక్కువగా టచ్‌లో ఉంటున్నారని ప్రచారం జరుగుతోంది.మొత్తం మీద టి.కాంగ్రెస్‌లో ఇంచార్జ్ దీపాదాస్ మున్షి ఫుల్ పవర్ సెంటర్‌గా మారారన్నదే గాంధీభవన్ టాక్. ఆమె ఆశీస్సులు ఉంటే పనులు చకచక జరుగుతాయనే టాక్‌తో దీప్‌దాస్ మున్షితో పరిచయం పెంచుకోడానికి, ఆమె ఆశీస్సులు పొందడానికి నేతలు పోటీపడుతున్నారు.

## అప్పులా...ఆగండి... ఆగండి...

**హైదరాబాద్ :** పాలన గాడిలో పెట్టే పనిలో రేవంత్ సర్కార్ ఉంది. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉన్న అతి పెద్ద సమస్య రుణ మాఫీ. ఆ తర్వాత ఆరు హామీలు నెరవేర్చేందుకు సమకూరవలసిన డబ్బు. ఇవన్నీ పక్కనపెడితే గత పదేళ్లుగా బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కు తిప్పలుగా తయారవుతున్నాయి. రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో ఎక్కువ శాతం అప్పులు, జీతాల చెల్లింపులకే పోతోంది. కేసీఆర్ సర్కార్ చేసిన అప్పులకు నెల నెలా వడ్డీలు కట్టవలసిన దుస్థితి ఏర్పడింది. యావరేజ్ న చూస్తే రోజుకు రూ.207 కోట్లు కేవలం వడ్డీల రూపంలో చెల్లించాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితిలో సంక్షే పథకాలను అమలు చేసేదెలా? అన్నదే రేవంత్ సర్కార్ ను వేధిస్తున్న సమస్య, రేవంత్ సర్కార్ కేలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్తగా అప్పులు ఇష్టారీతిన చేయొద్దనే నిర్ణయం తీసుకుంది. నెలకు కేవలం తెచ్చిన అప్పులకు కట్టే వడ్డీ రూ.6 వేల కోట్లకు పైగానే అని స్టేట్ ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అధికారులు చెబుతున్నారు. ఒక పక్క బీఆర్ఎస్ చేసిన అప్పులు ఎలాగోలా తిప్పలు పడి కడుతుంటే పదే పదే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ సర్కార్ ను రెచ్చగొట్టి ఇరుకున పెడుతున్నారు. రుణమాఫీ డెడ్ లైన్ అందులో భాగమే. ఇలాంటి డెడ్ లైన్స్ రెచ్చగొట్టి పెట్టించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఊపిరి సలపకుండా చేయడమే అని రాజకీయ విమర్శకులు సైతం బీఆర్ఎస్ ఎత్తుగడలను ఎండగడుతున్నారు. ఇప్పటి దాకా రేవంత్ సర్కార్ ప్రయోపయోగ నిర్మాణాలు, పథకాలు తదితర పనులకు గాను దాదాపు రూ.7 వేల కోట్ల మూలధన వ్యయంగా ఖర్చు చేసింది.గత సర్కార్ ఇష్టారీతిన చేసినట్లుగా గాక ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని రేవంత్ సర్కార్ రాష్ట్ర ఆర్థిక శాఖకు సూచనలు ఇచ్చారని తెలుస్తోంది. బడ్జెట్ లిమిట్స్ కు లోబడి మార్కెట్ రుణాలు తీసుకుని బడ్జెట్, ప్రణాళికేతర ఖర్చులకు సరిపడేలా సర్దుబాటు విధానాన్ని రేవంత్ సర్కార్ పాటిస్తోంది. పైగా గతంతో పోలిస్తే ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం ఆరంభంలోనే అప్పులు తగ్గుముఖం పట్టేలా చేశారు రేవంత్ . గతంతో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగినందున రుణాలు తీసుకునే పరిధి పెరిగింది. జీఎస్డీపీ ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వం తక్కువ అప్పులు చేయటం కొత్త మార్పునకు సంకేతం. సాధారణంగా ప్రభుత్వాలు తాము చేసే రీపేమెంట్ల కంటే ఎక్కువ రుణాలు తీసుకుంటాయి. కానీ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణం కంటే ఎక్కువ వడ్డీలు చెల్లించింది. తెచ్చిన అప్పుల కంటే తిరిగి చెల్లింపులు చేసింది ఎక్కువగా ఉండటం రేవంత్ సర్కారు ఆర్థిక క్రమశిక్షణకు అద్దం పడుతోంది.గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో రూ.31 వేల కోట్ల రైతు రుణాల మాఫీకి ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర నిర్ణయం తీసుకుంది. మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. భారీ నిధులతో కూడుకున్న పనులే. వీటన్నింటికీ మించి ప్రతి నెలా మొదటి అయిదు రోజుల్లోనే ఉద్యోగులకు జీతాలను పంపిణీ చేసే ప్రక్రియను పునరుద్ధరించిన తీరు రేవంత్ సర్కారు ఆర్థిక క్రమశిక్షణకు సాక్ష్యం.గత ప్రభుత్వం బడ్జెట్లో చూపించకుండా గుట్టుగా లోన్లు తెచ్చినట్లు కాకుండా.. రిజర్వు బ్యాంకు నుంచే బహిరంగంగానే మార్కెట్ రుణాలు తీసుకుంది. వీటిలో ఒక్క రూపాయి కూడా నిరర్థకంగా ఖర్చు చేయలేదు. తెలంగాణ ప్రజలపై మోపిన రుణభారం తగ్గించుకుంటూ వస్తోంది. . కాగా ఇప్పటిదాకా తెచ్చిన అప్పులన్నీ 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో రూ. 59 వేల 625 కోట్ల కేటాయింపులనుంచే కావడం గమనార్హం. ఇదే విషయాన్ని అసెంబ్లీలో సైతం ప్రకటిచింది కాంగ్రెస్ సర్కార్.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**- కాకినాడలో జులై 8 9 10 తేదీలలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు**

**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ విజేంద్ర మాట్లాడుతూ కాకినాడలో జులై 8 9 10 తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయాల పైన మరియు ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని తెలిపారు. కేవలం చదివే కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ సమాజంలో విద్యావ్యవస్థలో జరుగుతున్నటువంటి అవినీతిని వెలికితీయడానికి, అవినీతి అక్రమాల పైన పోరాటాలు చేయడానికి ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులపై విద్యార్థులలో చైతన్యం నింపడానికి విద్యార్థుల శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల దృష్టిని ఆలోచించి తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ప్రస్తుతం అధికారంలోకి రావడంతో విద్యార్థుల హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. డిగ్రీ ప్రవేశాలను ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్ విధానంలో కొనసాగించాలని పేర్కొన్నారు. పీజీ విద్యార్థులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షను రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెన మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలువిడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. కాకినాడలో జరుగుతున్న శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సమీర్, అబ్దుల్ ఖాదర్, రయాన్, నరసింహులు, రవి,

# వీసీ రాజీనామా

## విద్యార్థుల సంబరాలు

**విజయవాడ :** ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. గవర్నర్‌కు తన రాజీనామా లేఖను పంపారు. నాలుగు సంవత్సరాలుగా ఏయూ వీసీగా కొనసాగుతున్న ప్రసాద్ రెడ్డి.. 1987 నుంచి ఆంధ్రా యూనివర్శిటీలో కంప్యూటర్స్ విభాగపు హెచ్?ఓడీ, ప్రిన్సిపాల్, డీన్, రిజిస్ట్రార్, రెక్టార్?గా పనిచేశారు. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీసీ ప్రసాద్ రెడ్డి రాజీనామా ఆసక్తిని కలిగించింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో వీసీగా నియమితులైన ప్రసాద్ రెడ్డి.. అప్పటి అధికార పార్టీ నేతలకు అనుకూలంగా పనిచేశారన్న విమర్శలను ఎదుర్కొన్నారు. ప్రసాద్ రెడ్డి హయాంలో యూనివర్సిటీని అత్యున్నత స్థాయికి తీర్చిదిద్దారని అందువల్లే ఇప్పటివరకూ ఎప్పుడూ దక్కని న్యాక్ ఎ++ అవార్డు వచ్చిందని ఆయన వర్గీయులు చెబుతున్నారు. ఆంధ్రా యూనివర్సిటీ వీసీ కార్యాలయం విశాఖ రాజకీయ కార్యాలయంగా మారిందని టిడిపి విమర్శలు చేస్తోంది. అదే సమయంలో యూనివర్సిటీలో పదోన్నతుల్లో సామాజిక న్యాయం పాటించలేదని, కొంతమందిని టార్గెట్ చేసి ఇబ్బంది పెట్టారని, వివక్ష చూపారన్న విమర్శల ఎదుర్కొంది. కొందరు మాజీ ప్రొఫెసర్లతో పాటు ప్రతిపక్షాలు కూడా పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తూ వచ్చాయి. తాజా పరిణామాల నేపథ్యంలో వీసీ రాజీనామా అంశం విస్తృత చర్చికి దారితీసింది.ప్రతిష్ఠాత్మక ఆంధ్రా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్?పై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. 1987 నుంచి అంటే దాదాపు 37 సంవత్సరాలుగా ఆంధ్ర యూనివర్సిటీలో రిజిస్టర్, రెక్టార్గా, ప్రిన్సిపల్, హెచ్?ఓడిగా అన్ని పరిపాలన స్థాయిల్లో పనిచేసిన ప్రసాద్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వైస్ ఛాన్సర్?గా నియమితులయ్యారు. అంతకుముందు ఆయన జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా యూనివర్సిటీల్లో విద్యార్థులతో చేసిన కార్యక్రమాల్లో అత్యుత్సాహం చూపారని అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఆయన్ని సస్పెండ్ చేసింది. దాంతో వైఎస్ఆర్సీపీ అధికారంలోకి రాగానే ఆయనను వైస్ ఛాన్సలర్?గా నియమించింది. వైస్ ఛాన్సర్?గా వివిధ కంపెనీల సిఎస్ఆర్ నిధులను సమీకరించి యూనివర్సిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారన్న పేరు ఉంది. కంపెనీల అవసరాలు కనుగుణంగా సిలబస్?ను అనుసంధానిస్తూ ప్రాక్టికల్ విద్యకి ఎక్కువ ఆసక్తి చూపారు అన్న వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. అదే సమయంలో ఏహబ్?ని ఏర్పాటు చేసి పలు ఔత్సాహక విద్యార్థుల స్టార్ట్ అప్?లకు ప్రమోషన్ కల్పించే విధంగా చర్యలు తీసుకున్న ప్రసాద్ రెడ్డి హయాంలో యూనివర్సిటీకి మాక్ ఏ డబల్ ప్లస్ అవార్డు లభించింది.మరోవైపు పవిత్రమైన విద్యా సంస్థను ఒక రాజకీయ కేంద్రంగా మార్చారని ఆరోపిస్తున్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అంటే ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉండేదనీ.. కానీ ఇప్పుడు ఆంధ్రా యూనివర్సిటీ ప్రతిష్ఠను మసకబారేలా చేశారంటూ టీడీపీ విమర్శలు చేసింది. విద్యా ప్రమాణాలు పడిపోయాయని, విద్యలో నాణ్యత ఎప్పుడూ లేనంతగా దిగజారినపోయేలా చేశారనీ వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు టీ ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు. కంప్యూటర్ సైన్స్ విభాగంలోని తన ఆఫీసును వైసీపీ ఆఫీసుగా మార్చేసి, పార్టీ వ్యూహాలు, కార్యక్రమాలకు కేంద్రంగా తయారు చేశారని ఆచార్యుడి పదవికి మచ్చ తెచ్చేలా వ్యవహరించారంటున్నారు టీడీపీ నేతలు. ప్రసాద్ రెడ్డి వైస్ ఛాన్సలర్ అయ్యాక జగన్మోహన్ రెడ్డి, విజయసాయి రెడ్డి పుట్టినరోజు వేడుకలు, పార్టీ కార్యకలాపాలు చేయడం మొదలు పెట్టారని మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ రావు తాజాగా విమర్శించారు. అర్హతలున్న ఎంతోమంది ప్రొఫెసర్లు ఆంధ్రా యూనివర్సిటీలో ఉండగా ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో లెక్చరర్?గా వచ్చిన స్టీఫెన్?ను రిజిస్ట్రార్?గా నియమించారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వైస్ ఛాన్సలర్?ను మార్చాలని నిర్ణయించిన ప్రభుత్వం ఆ మేరకు సాయంత్రం లోపు రాజీనామాను ఇవ్వాలని కోరింది. ఈ నేపథ్యంలోనే వీసీ ప్రసాద్ రెడ్డి రాజీనామా చేశారు

# టీచర్‌కు స్టూడెంట్స్ ట్రీట్ మెంట్

**ఖమ్మం :** మద్యం సేవించి ఉపాధ్యాయ వృత్తికే కలంకాన్ని తెచ్చాడో ప్రబుద్ధుడు. తాగిన మైకంలో విద్యార్థులను దూషించడంతో స్థానికుల తరగతి గదిలో బంధించారు. స్థానికంగా కలకలం సృష్టించిన ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం ఇల్లందులపాడు ప్రాథమిక పాఠశాలలో మద్యం సేవించి పాఠశాల విధులకు హాజరయ్యాడు. సుధాకర్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు మద్యం మత్తులో క్లాస్ రూమ్‌లోకి వచ్చి, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల దురుసుగా ప్రవర్తించాడు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. ఆగ్రహంతో ఊగిపోయిన స్థానికులు స్కూల్‌కు వచ్చి తరగతి గదిలో బంధించి తాళం వేశారు విద్యార్థులతో తల్లిదండ్రులు స్థానికులు. విద్యార్థులను మంచి మార్గంలో నడిపించవలసిన ఉపాధ్యాయుడే మద్యం సేవించి ఉపాధ్యాయ వృత్తికే కలంకాన్ని తెచ్చాడు. తాగిన మత్తులో విద్యార్థులను దూషించి స్థానికుల చేత తరగతి గదిలో బంధించారు.ఇల్లందులపాడు ప్రాథమిక పాఠశాలకు ఒకే ఒక ఉపాధ్యాయుడు సుధాకర్. ఐదు తరగతులకు ఒకడే బోధిస్తున్నాడు. ఆ ఒక్కడు కూడా సక్రమంగా హాజరు కాకపోగా, నిత్యం మద్యం సేవించి రావడం, ఇష్టం వచ్చినట్లు విద్యార్థులను దూషిస్తున్నాడు. మద్యం సేవించి రావడం దురదృష్టకరం. తరగతి గదిలో దూషించడంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు కొంతమంది స్థానికులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడిని పరిస్థితిని పరిశీలించారు. గదిలో పెట్టి తాళం వేసి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. మద్యం సేవించి పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయుడు సుధాకర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు

# నీట్ వ్యవహారం... సీబీఐ దూకుడు

**పాట్నా :** నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం.. యావత్ దేశాన్ని కుదిపేస్తోంది. పరీక్షలు నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మీద విమర్శలు వెల్లువెత్తాయి. తమ పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడిందని తల్లిదండ్రులు ఆరోపిస్తుంటే.. విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాలు ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబడుతున్నాయి. దీనిపై పార్లమెంట్ లోనూ చర్చ జరగాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.. సంచలనంగా మారిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న సీబీఐ.. ఇప్పటికే పలువురిని అరెస్టు చేసింది.. తాజాగా.. నీట్ యూజీ పేపర్‌లీక్ కేసులో జార్ఖండ్ జర్నలిస్ట్ ను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు.. శనివారం జమాలుద్దీన్ అన్సారీని అరెస్ట్ చేసిన అఃఎ అధికారులు అతన్ని విచారిస్తున్నారు. శుక్రవారం ఝూర్ఖండ్‌లోని హజారీబాగ్‌లో ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్‌ను అరెస్టు చేసిన తర్వాత.. జర్నలిస్ట్ ను అదుపులోకి తీసుకున్నారు. హజారీబాగ్ నగరంలో నీట్ పరీక్ష నిర్వహణకు స్థానిక ఒయాసిస్ స్కూల్ ప్రిన్సిపల్ ఎహ్సానుల్ హక్ సమన్వయకర్తగా వ్యవహరించారు. వైస్‌ప్రిన్సిపల్ ఇంతియాజ్ ఆలం ఎన్‌టీఏ అబ్జర్వర్, ఒయాసిస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం సమన్వయకర్తగా వ్యవహరించారని.. అధికారులు వెల్లడించారు. వారిద్దరిని పూర్తిస్థాయిలో ప్రశ్నించిన అనంతరం అరెస్టు చేశారు. ఇదే కేసులో జిల్లాకు చెందిన మరో అయిదుగురిని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఈ తరుణంలో వారు ఇచ్చిన వివరాల ఆధారంగా.. జార్ఖండ్ జర్నలిస్ట్ జమాలుద్దీన్ అన్సారీని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.కేసులో ఇప్పటికే అరెస్టైన హజారీబాగ్ స్కూల్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఈ ఇద్దరు నిందితులకు జర్నలిస్ట్ జమూలుద్దీన్ సహకరించాడని అఃఎ పేర్కొంది.. నీట్ పేపర్ లీకేజీకి సంబంధించి గుజరాత్‌లోని ఏడు చోట్ల అఃఎ సోదాలు నిర్వహించింది.. ఆనంద్, ఖేడా, అహ్మదాబాద్, గోద్రా జిల్లాల్లో తనిఖీలు చేశారు. నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో ఇప్పటివరకూ 6 ఈఎఫ్‌ఐల నమోదుచేశారు.కాగా.. జూన్ 27న ఈ కేసులో సీబీఐ తొలి అరెస్టు చేసింది . పాట్నాకు చెందిన ఇద్దరు అరెస్టయిన నిందితులు అశుతోష్ కుమార్, మనీష్ కుమార్ ను అరెస్టు చేశారు. పరీక్షకు హాజరైన వారిలో కొందరికి లీక్ అయిన నీట్ ప్రశ్నపత్రం, సమాధానాల కీలను ఇచ్చినట్లు తేలడంతో వారిని అరెస్టు చేశారు. నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణను కేంద్ర ఏజెన్సీకి అప్పగిస్తామని విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించిన ఒక రోజు తర్వాత జూన్ 23న సీబీఐ ఎఫ్ఐఆర్ ను నమోదుచేసింది.

# గోదావరిలో దూకిన మహిళ..

## కాపాడిన జాలర్లు

**రాజమండ్రి** కొందరు చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తాజాగా ఓ వివాహిత కుటుంబ కలహాలతో గోదావరిలో దూకి ఆత్మహత్యకు యత్నించగా అక్కడి జాలర్లు ఆమెను రక్షించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తూ.గో జిల్లా రాజమండ్రికచెందిన ఓ వివాహిత కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించి రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జి వద్ద గోదావరిలో దూకింది. స్థానికుల సమాచారంతో విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించి అక్కడి జాలర్లను అప్రమత్తం చేశారు. వారు పడవపై వేగంగా వెళ్లి సదరు మహిళను రక్షించారు. జాలర్ల సాయంతో మహిళను రక్షించిన పోలీసులు ఆమెను స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కాగా, జాలర్లు సినిమా స్టైల్లో మహిళను రక్షించిన తీరుపై అంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. సకాలంలో స్పందించిన పోలీసులపై సైతం ప్రశంసలు కురుస్తున్నాయి. రాజమండ్రి టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రత్తయ్య, కానిస్టేబుల్ లీలకుమార్‌పై ప్రశంసల జల్లు కురుస్తోంది. మహిళను జాలర్లు రక్షించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

# సునీతా విలిమయ్స్ ఎప్పుడొస్తారు..

**న్యూయార్క్ :** ఈ నెల ప్రారంభంలో ప్రముఖ ఆస్ట్రోనాట్? సునీతా విలియమ్స్? ఆమె కొలీగ్ బుచ్ విల్ మోర్ ఇద్దర్నీ నాసా స్పేస్‌కి పంపించిందన్న విషయం గుర్తుందా..? నిజానికి ఆటంకాలతోనే మొదలైన వాళ్ల ప్రయాణం ఇప్పుడు ఆందోళనకరంగా మారింది. అసలు ఆమె భూమిపైకి ఎప్పుడొస్తారన్న క్లారిటీ రావట్లేదు. నాసా కూడా ఆమె తిరుగు ప్రయాణంపై ఆ రోజొస్తారు.. ఈ రోజొస్తారని చెబుతున్నారే తప్ప?పూర్తి స్థాయిలో స్పష్టత ఇవ్వడం లేదు . భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ రోదసి యాత్ర ఇది మూడోసారి.అయితే వాళ్ల మిషన్ కేవలం 8 రోజులు మాత్రమే అంటే జూన్ 13 తిరిగి భూమికి రావాల్సి ఉంది. కానీ అలా జరగలేదు. ఆ తర్వాత వాళ్లిద్దరూ జూన్ 26న తిరుగు ప్రయాణం అవుతారని నాసా చెప్పింది.. కానీ మళ్లీ అదే సమస్య స్టార్ లైనర్ స్పేస్ క్రాఫ్ట్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారి ప్రయాణం వాయిదా పడినట్టు నాసా ప్రకటించింది. వ్యోమనౌకలో హీలియం లీకేజీ సమస్య ఏర్పడటంతో దాన్ని సరిదిద్దే పనిలో స్టార్ లైనర్ ఇంజనీర్లు ఉన్నారు. అయితే ఇప్పటికీ ఇంకా పరిష్కారం దొరకలేదు. దీంతో సునీతా విలియమ్స్, మరో వ్యామోగామి బుచ్ విల్ మోర్ ఎప్పుడు భూమికి తిరిగి వస్తారన్న విషయంలో స్పష్టత లేదు

# వరల్డ్ కప్‌లో పాల్గొంటే... డబ్బులే..డబ్బులు

**ముంబై :** 2024 ప్రపంచకప్ మెగా టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన వారిపై... రన్నరప్‌గా నిలిచిన వారిపైనా కోట్ల వర్షం కురవనుంది. టీ 20 ప్రపంచ కప్ 2024 ప్రారంభానికి ముందే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టైటిల్ విన్నర్స్‌కు ఎంత ప్రైజమనీ దక్కుతుందో వెల్లడించింది. కేవలం విశ్వ విజేతలకేకాక... రన్నరప్‌గా నిలిచిన వారికి.. సూపర్ ఎయిట్‌కు అర్హత సాధించిన వారికి... కూడా ప్రైజ్ మనీని ప్రకటించింది. ఈ మెగా టోర్నమెంట్ కోసం మొత్తం 11.25 మిలియన్ల అమెరికా డాలర్ల ప్రైజ్ మనీని ఐసీసీ ప్రకటించింది. అంటే మన కరెన్సీలో అక్షరాల రూ.93.5 కోట్ల రూపాయలు. 2022లో జరిగిన ప్రపంచ కప్‌తో పోలిస్తే ఈసారి ప్రైజ్ మనీని ఐసీసీ రెట్టింపు చేసింది. రెండేళ్ల క్రితం జరిగిన టీ 20 ప్రపంచకప్‌లో ప్రైజ్ మనీగా రూ. 46.6 కోట్లు ఇచ్చిన ఐసీసీ ఈసారి మాత్రం 93 కోట్ల రూపాయాలు కేటాయించింది. 2022 ప్రపంచకప్ గెలిచిన ఇంగ్లాండ్‌కు అప్పుడు 46 కోట్లలో 13.3 కోట్లు అందించారు.2024 టీ 20 ప్రపంచకప్‌లో గెలిచిన జట్టుకు ఈసారి దాదాపు 20 కోట్ల రూపాయలు అందనున్నాయి. ఈ మెగా టోర్నీ తుది సమరంలో టీమిండియా-దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. ఈ తుదిపోరులో విజేతగా నిలిచే జట్టుకు భారత కరెన్సీలో దాదాపు రూ. 20.4 కోట్ల ప్రైజ్ మనీ దక్కనుంది. రన్నరప్‌గా నిలిచిన జట్టుకు ఇందులో సగం ప్రైజ్ మనీని అందిస్తారు. రన్నరప్ జట్టుకు రూ.10.6 కోట్ల ప్రైజ్ మనీ ఇస్తారు. ఈ ప్రపంచకప్‌లో చివరి స్థానంలో నిలిచిన జట్లకు కూడా ప్రైజ్ మనీ ఇస్తారు. సెమీ ఫైనల్‌లో ఓడిన రెండు జట్లు కూడా రూ. 6.5 కోట్లు అందుకోబోతున్నాయి. సూపర్-8 దశను దాటన జట్లకు కూడా ఐసీసీ ప్రైజ్ మనీ అందివ్వనుంది. సూపర్-8కు చేరుకుని సెమీస్‌కు రాని ఒక్కో జట్టుకు రూ.3.19 కోట్ల ప్రైజ్ మనీని ఇస్తారు. గ్రూప్ దశలో నిష్క్రమించిన 12 జట్లకు కూడా ఈ టోర్నమెంట్‌తో ప్రయోజనం చేకూరనుంది. గ్రూప్ దశలో మూడో స్థానంలో నిలిచిన ఒక్కో జట్టుకు రూ.2.5 కోట్లు ఇస్తారు. పాయింట్ల ఆధారంగా 13 నుంచి 20వ స్థానంలో నిలిచిన జట్లకు ఒక్కో టీమ్‌కు రూ.1.87 కోట్లు ఇవ్వనున్నారు. ఈ వరల్డ్ కప్‌లో ఒక మ్యాచ్ గెలిచిన జట్లకు ప్రత్యేకంగా రూ. 26 లక్షలు ఇస్తామని ఐసీసీ ఇప్పటికే ప్రకటించింది. ఒక జట్టు టోర్నమెంట్‌లో ఒక విజయాన్ని మాత్రమే నమోదు చేసినా ప్రైజ్ మనీ కాకుండా విడిగా రూ. 26 లక్షల ప్రైజ్ మనీ ఇస్తారు. 2 మ్యాచ్‌లు గెలిచిన జట్టుకు ప్రత్యేకంగా రూ.52 లక్షలు ఇస్తామని ఐసీసీ వెల్లడించింది.

# 18 నుంచి డీఎస్సీ షెడ్యూల్...

**హైదరాబాద్ :** తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహించనున్న డీఎస్సీ పరీక్షల షెడ్యూలును విద్యాశాఖ జూన్ 28న ప్రకటించింది. దీనిప్రకారం జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు. తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత (సీబీఆర్‌టీ) విధానంలో రోజుకు రెండు షిఫ్టుల్లో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు.ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జులై 18న మొదటి షిఫ్ట్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పరీక్ష, సెకండ్‌షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (ఖఇ) పరీక్ష జరగనున్నాయి. జులై 19 నుంచి 22 వరకు వివిధ మాధ్యమాల ఎస్జీటీ (ాఉ) పరీక్షలు నిర్వహించనున్నారు. జులై 20న ఎస్‌జీటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్, స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక జులై 22న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ జులై 24న స్కూల్ అసిస్టెంట్ బయాలాజికల్ సైన్స్ , జులై 26న తెలుగు భాషా పండిట్ (, సెకండరీ గ్రేడ్‌టీచర్ పరీక్ష, జులై 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహిస్తారు.రాష్ట్రంలో మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి సంబంధించి గత ఫిబ్రవరి 28న పాఠశాల విద్యాశాఖ డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం విధితమే. దరఖాస్తుల గడువు ఈ నెల 20తో ముగిసింది. ఈ పోస్టులకు మొత్తం 2.79 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అభ్యర్థుల పరంగా చూస్తే, సుమారు 2 లక్షల వరకు ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు.

### టీఎస్ డీఎస్సీ 2024 పరీక్షల షెడ్యూలు..

- జులై 18న మొదటి షిఫ్ట్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, రెండో షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహిస్తారు.
- జులై 19న సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష
- జులై 20న ఎస్జీటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్, స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు
- జులై 22న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ పరీక్ష
- జులై 23న సెకండరీ గ్రేడ్ టీచర్స్ పరీక్ష
- జులై 24న స్కూల్ అసిస్టెంట్ - బయలాజికల్ సైన్స్ పరీక్ష
- జులై 25న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఉర్దూ, మరాఠీ పరీక్షలు
- జులై 26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష
- జులై 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష.
- ఆగస్టు 5 వరకు మిగతా పరీక్షలను నిర్వహించనున్నారు.

తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి జులై 17 నుంచి కంప్యూటర్ ఆధారిత డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. డీఎస్సీ దరఖాస్తు గడువు జూన్ 20తో ముగియగా.. మొత్తం 2,79,956 దరఖాస్తులు అందాయి. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 27,027 దరఖాస్తులు రాగా.. తర్వాత నల్గొండ నుంచి 15,610 దరఖాస్తులు అందాయి. నాన్‌లోకల్ కోటా (5 శాతం) కింద అవకాశం ఉండటంతో ఇతర జిల్లాలకు చెందినవారు కూడా.. హైదరాబాద్ జిల్లాలో అధికంగా దరఖాస్తులు వచ్చాయి. ఇక అతి తక్కువగా మేడ్చల్ జిల్లా నుంచి 2,265 దరఖాస్తులు రాగా.. ఆ తర్వాత జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 2,828 దరఖాస్తులు అందాయి. ఈ లెక్కన ఒక్కో పోస్టుకు 25 చొప్పున పోటీపడుతున్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక విద్యారంగాన్ని కాపాడండి

## - యుటియఫ్ వినతి

**బద్వేలు** ప్రభుత్వ ప్రాథమిక విద్యారంగానికి గొడ్డలిపెట్టుగా మారిన జీవో నెంబర్ 117 ను రద్దు చేసే విధంగా ప్రభుత్వంపై తగిన ఒత్తిడి తీసుకురావాలని కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు రెడ్డిని యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పక్షాన కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.శనివారం ఉదయం కడపలోని శ్రీనివాసులు రెడ్డి నివాసంలో యుటిఎఫ్ నాయకులు ఆయనను కలిసి ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయవలసిందిగా అభ్యర్థించారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 117 ను రద్దుచేసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను యధావిధిగా కొనసాగిస్తామని ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని రద్దుచేసి ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలను పాత పద్ధతి లో కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉన్నత పాఠశాలలు ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు, ప్లస్ టు వరకు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక విద్య మాతృభాషలోను,ఉన్నత విద్య తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాల్లో కొనసాగించాలని తెలిపారు.ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను గుర్తించి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని, విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు కొనసాగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

జీవో నెంబర్ 117 ను వెంటనే రద్దు చేసి వీలైనంత త్వరగా డీఎస్సీ నియామకాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన అప్రెంటిస్ విధానాన్ని రద్దుచేసి కొత్తగా నియామకం అయ్యే ఉపాధ్యాయులకు పూర్తి వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మోడల్ స్కూల్, ఎయిడెడ్ మరియు గురుకుల పాఠశాలల్లోని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రెగ్యులర్ వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల కు దూరం చేసి బోధనకు మాత్రమే పరిమితం చేయాలని అనవసర యాప్ లన్నింటినీ రద్దు చేయాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలన్ని చెల్లించి కొత్త పిఆర్సి ని ప్రకటించే విధంగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సివి రమణ చింతకొమ్మదిన్నె మండల అధ్యక్షుడు కేదార్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇండ్లు

# అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి ప్రతినిధి:** స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన పెద్దపల్లి పట్టణ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొనీ లాటరీ పద్ధతిన 466 మంది లబ్దిదారులకు ఇండ్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేసి సంవత్సరన్నర కాలం గడిచిందని, తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లబ్ధిదారులకు ఇండ్లు కేటాయింపు చేయాలని ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ప్రస్తుతం పారదర్శకంగా లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నివాసయోగ్యంగా మార్చేందుకు విద్యుత్తు, త్రాగునీటి సరఫరా డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్, మొదలగు మౌళిక వసతులు 6.5 కోట్లతో పనులు మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని, అప్పుడు లబ్ధిదారులు వారి ఇండ్లలో నివసించడానికి వెళ్లవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో మొదటి దశలో సొంత జాగా ఉన్న వారందరికీ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, అనంతరం రెండవ, మూడవ విడతలో జాగా లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి కావాల్సిన నిధులను సైతం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తు న్నామని, మహిళలకు ఉచిత బస్సు రవాణా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్తు పథకాలు అమలు చేశామని, 2 లక్షల రుణ మాఫీ ప్రక్రియ జరుగుతుందని, రాబోయే వానాకాలం నుంచి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటిస్తామని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ పట్టణంలోని రాంపల్లి, చందపల్లి వద్ద నిర్మించిన 484 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలో దరఖాస్తులు స్వీకరించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం 466 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహిస్తున్నామని, లాటరీ పద్ధతిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఈ ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేయడం జరుగుతుం దని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 మంది దివ్యాంగ లబ్ధిదారులకు గ్రౌండ్ ఫ్లోర్ నందు ఇండ్లు కేటాయిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ , వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 3న గరికపాటి నర్సింహా రావు ఆధ్యాత్మిక ప్రవచనం

**సూర్యాపేట** జులై 3 బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్ లో ఆధ్యాత్మిక ప్రవచకులు మహా సహస్రవదాని, పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు చే కర్మ సిద్ధాంతంపై భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనము బోధించనున్నట్లు కార్య క్రమ నిర్వాహకులు బొమ్మిడి అశోక్ తెలిపారు. శనివారము సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని రవి మహల్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తన ఆధ్యాత్మిక బోధనలతో ఎంతోమందినీ ఆధ్యాత్మిక చింతన వైపు మళ్లించితన వాగ్వైభవంతో నవ్వులను పండించడమే కాకుండా, ఆలోచనలను రగిలించే సంస్కరణ రణ పండితుడు, మహా సహస్రావధాని, ప్రవచన కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి గరికపాటి నరసింహారావు అన్నారు. జూలై 3 బుదవారం శనివారం సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు జరుగు ఈ ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమానికి ఆధ్యాత్మిక వేత్తలు, పట్టణ ప్రముఖులు, సాహిత్య అభిలాషులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ ప్రవచన కార్యక్రమము సాయంత్రం 5 గంటల కు ప్రారంభము అవుతున్న0దున సమయ పాలన పాటి0చి ఆధ్యాత్మిక సభ ప్రాంగణం కు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సన్నిధి అరణ్య డెవలపర్స్, వి కేర్ హాస్పిటల్, గ్లోబల్ కంటి ఆసుపత్రులతో పాటు ఫంక్షన్ హాల్ ఉచితంగా అందజేసిన రవి మహల్ యజమాని కర్నాటి రవి కుమార్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశంలో తూముల ప్రవీణ్, నూకల శైలేందర్, బొడ్డు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణి




**ఎమ్మిగనూరు** పట్టణంలోని కేజీబీవీ 10 తరగతి విద్యార్థినులకు బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుట్టా ప్రతుల్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ బుట్టా ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు ఇప్పటికే చాలా చేశామని పేర్కొన్నారు. ముందు,ముందు పట్టణంలో కూడ సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుంటామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బుట్టా ఫౌండేషన్ మేనేజర్ చరిత, కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం నిల్వ కేంద్రాలను తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల

**కాకినాడ** పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని క్షేత్రస్థాయిలో రీసైకిలింగ్ చేసి విదేశాలకు తరలించే వారిపై సమ గ్ర విచారణ చేపట్టి, తగు చర్యలు తీసు కోవడం జరుగుతుందని రాష్ట్ర పౌరస రఫరాలు,ఆహారం, వినియోగ దారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.కాకినాడ జిల్లాలో పర్యటనలో భాగంగా ఆయన..రాష్ట్ర పౌరసరఫరాల విసి, ఎండీ వీరపాండ్యన్, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాలు, రెవిన్యూ, లీగల్ మెట్రాలజీ తదితర శాఖల అధికా రులతో కలిసి కాకినాడ పట్టణం పరిధిలోని పోర్ట్ ఏరియా, కాకినాడ రూరల్, ముమ్మిడివరం నియోజకవర్గాల్లోని బియ్యం గోదాములు, ఆగ్రో ఇండస్ట్రీ లను తనిఖీ చేసి, నమూనాలను సేకరించారు. తొలుత పోర్ట్ ఏరియాలో ఉన్న విశ్వప్రియ బియ్యం గోదాము, బీచ్ రోడ్డులోని సాటక్స్ ఇండియా రవీంద్ర బియ్యం గోదాము, మానస ఎక్స్ పోర్ట్, డీఎస్ఎన్ బియ్యం గోదాము, కరప మండలం నడకుదురులోని లావన్ ఇంటర్నేషనల్ బియ్యం గోదాము, చల్లంగిలోని సరళ ఫుడ్స్, తాళ్ళరేవు మండలం యానం రోడ్డు చల్లంగిలోని విష్ణు పట్టాభిరామ ఫుడ్స్, ఆగ్రో ఇండస్ట్రీ, చోల్లంగి విశ్వగోదాము, తురంగిలోని వివిఎస్.రాజు సన్స్ తదితర బియ్యం గోదాములను అధికారులతో కలిసి బియ్యం నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రెండు రోజుల కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా ఉదయం నుంచి 10 బృందాలు కాకినాడ పట్టణం, కాకినాడ గ్రామీణం, ముమ్మిడివరం నియోజకవర్గాల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బియ్యం నిల్వల కేంద్రాలను తనిఖీలు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని క్షేత్రస్థాయిలో రీసైకిలింగ్ చేసి అక్రమంగా విదేశాలకు తరలించే వారిపై సమగ్ర విచారణ చేపట్టి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

క్షేత్రస్థాయిలో వినియోగదారులకు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని నూటికి నూరు శాతం నిజాయితీగా చేరేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి నష్టం కలిగించేలా పనిచేస్తున్న వారిపై చట్టపరకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తనిఖీలు నిర్వహించిన పది ప్రాంతాల్లో ఏడు చోట్ల పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ చేస్తున్నట్లు స్పష్టమైన ఆధారాలు దొరికాయన్నారు. వీరందరి మీద సెక్షన్ 6ఏ, లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా కేసులు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకకుంటామన్నారు. కాకినాడ ప్రాంతాన్ని మాఫియాకు అడ్డాగా తయారు చేశారని, 2019- 24 మధ్య చాలా మార్పు చోటు చేసుకున్నాదన్నారు. పీడిఎస్ బియ్యానికి సంబంధించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా అడుగులు వేయడం ప్రారంభించామని మంత్రి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు నిజాయితీగా పని చేసి, ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. నమోనాలు సేకరించి, ఆధారాలు దొరికిన చోట స్టాక్ సీజ్ చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. రెవిన్యూ, పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజీ శాఖలు సమన్వయంతో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ తనిఖీలు భవిష్యత్తులో ఇంకా కొనసాగుతయాని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులు

పెద్దగా విజయవంతం కాలేకపోతోంది. దీనికి కారణం ఆ పార్టీ గతంలో ఇప్పుడు చేసిన రెండు తప్పులే. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల్ని అవసరం లేకపోయినా చేర్చుకుని ఆ పార్టీ ఎల్పీల్నీ విలీనం చేసుకోవడం మరొకటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కూల్చేస్తామని హెచ్చరికలు జారీ చేయడం.

### గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని చేర్చుకున్న కేసీఆర్

తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ పదేళ్ల పాటు చక్రం తిప్పారు. తెలంగాణలో ఆయనకు తిరుగులేదు. అలా లేకుండా చేసుకోవడానికి ఆయన అనుసరించిన అస్త్రం చేరికలు, ఏ పార్టీని వదిలి పెట్టలేదు. చివరికి కమ్యూనిస్టుల్ని కూడా వదిలి పెట్టలేదు. మొదటి విడత సాధారణ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టుల తరపున గెలిచిన వారందర్నీ పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నించారు. దాదాపుగా సక్సెస్ అయ్యారు. కాంగ్రెస్ ఎల్పీని విలీనం చేసేసుకున్నారు. 2018లో రెండో సారి గెలిచినప్పుడు ఎమ్మెల్యేల అవసరం లేకపోయినా కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టలేదు. పలువురు ఎమ్మెల్యేలకు పదవులు ఆఫర్ చేసి మరీ పార్టీలో చేర్చుకున్నారు. కాంగ్రెస్ తరపున గెలిచిన సబితా ఇంద్రారెడ్డితో మంత్రిగా ప్రమాణం చేయించారు. మొదటి విడతలో టీడీపీ తరపున గెలిచిన తలసానితో మంత్రిగా ప్రమాణం చేయించారు. ఇలా తెలంగాణలో ఎవరు గెలిచినా బీఆర్ఎస్ లో చేరిపోవాలన్న వాతావరణాన్ని తీసుకొచ్చారు. ఎవరిపైనా స్పీకర్ చర్యలు తీసుకోవడం ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రయోగించడం వంటివి చేయలేదు.

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని ప్రకటనలు

మూడో సారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలనుకున్న కేసీఆర్‌కు ప్రజలు గట్టి షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. అయితే ప్రజాతీర్పును అపహాస్యం చేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించింది. ఈ ప్రభుత్వం ఆరు నెలల కంటే ఎక్కువ ఉండదంటూ ప్రకటనలు చేశారు. బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని కూల్చేస్తామన్నట్లుగా సంకేతాలు ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే బీజేపీకి ఎక్కువ సీట్లు వచ్చి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది. అలా తెప్పించడానికి బీఆర్ఎస్ తనను తాను త్యాగం చేసిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అయినా కేసీఆర్ కు ఏదీ కలసి రాలేదు. కానీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలు మాత్రం బలంగానే ఉన్నాయి.

### బీఆర్ఎస్ తప్పులనే చూపిస్తూ తాము తప్పేం చేయడం లేదని ప్రజలకు చెబుతున్న రేవంత్

గతంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ఎల్పీల్ని విలీనం చేసుకుందని పదే పదే గుర్తు చేయడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రజల్లో తమపై వ్యతిరేకత రాకుండా చూసుకుంటున్నారు. అదే సమయంలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేశారని కూడా ఆరోపిస్తున్నారు. తాము చేతులు ముడుచుకుని కూర్చోవాలా అని ప్రశ్నిస్తున్నారు. ఇవి తెలంగాణ సమాజంలోకి బలంగా వెళ్తున్నాయి. చేరికలు ఫిరాయింపులు అసలు మొదటి బెట్టిందే బీఆర్ఎస్ అన్న భావనకు వస్తున్నారు. గతంలో కేసీఆర్ చేశారు కాబట్టి పైగా ప్రభుత్వాన్ని పడగొడతామని బెదిరిస్తున్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ చేరికల్ని ప్రోత్సహించినా తప్పు లేదన్న భావనకు ప్రజలు వచ్చేలా చేయడంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తోంది. ఫలితంగా తమ పార్టీ తరపున గెలిచిన వారు పార్టీ మారిపోతున్నా బీఆర్ఎస్ గట్టిగా డిఫెండ్ చేసకోలేకపోతోంది. ప్రజా మద్దతు కూడగట్టుకోలేకపోతోంది. చివరికి పోతే పోయారు మనకు కార్యకర్తలు ఉన్నారని అనుకుంటున్నారు. రాజకీయాలు రివర్స్ అవడానిక ఐదేళ్లు చాలు. ఈ సూక్ష్మాన్ని గుర్తించడంలో రాజకీయ పార్టీలు విఫలం కావడంతోనే అసలు సమస్య వస్తోంది.

# టీ20 ప్రపంచ కప్ విజేతగా టీమిండియా

భావోద్వేగానికి గురయ్యారు. బ్యాట్‌తో విజయంలో కీలక పాత్ర పోషించిన విరాట్ కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 12 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్వింటన్ డికాక్ (39), ట్రిస్టన్ స్టబ్స్ (31) జట్టును ఆదుకున్నారు. దీంతో దక్షిణాఫ్రికా లక్ష్యం దిశగా సాగింది. స్టబ్స్ ఔట్ అయ్యేటప్పటికి దక్షిణాఫ్రికా స్కోరు 8.5 ఓవర్లలో 70/3గా ఉంది. ఈ సమయంలో భారత్ పోటీలోకి వచ్చింది. కానీ సరిగ్గా ఇప్పుడే క్రీజులోకి వచ్చిన హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసం సృష్టించాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ముఖ్యంగా అక్షర్ పటేల్ వేసిన 15వ ఓవర్లో 2 సిక్సులు, 2 ఫోర్లు బాది 24 పరుగులు రాబట్టాడు. ఈ క్రమంలోనే 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో సమీకరణం 30 బంతుల్లో 30 పరుగులుగా మారిపోయింది. 16 ఓవర్ వేసిన బుమ్రా 4 పరుగులు మాత్రమే ఇచ్చాడు. 17 ఓవర్ తొలి బంతికే హెన్రిచ్ క్లాసెన్‌ను ఔట్ చేసిన హార్దిక్ పాండ్యా ఇండియాకు బిగ్ రిలీఫ్ ఇచ్చాడు. 27 బంతుల్లో 52 పరుగులు చేసిన అనంతరం క్లాసెన్ ఔట్ అయ్యాడు. ఆ ఓవర్‌లో పాండ్యా నాలుగు పరుగులు మాత్రమే ఇచ్చాడు. అనంతరం 18వ ఓవర్ వేసిన బుమ్రా 2 పరుగులు ఇచ్చి మార్కో జాన్సెన్‌ను ఔట్ చేశాడు. దక్షిణాఫ్రికా విజయ సమీకరణం 2 ఓవర్లలో 20 పరుగులుగా మారింది. చివరి రెండు ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేసి దక్షిణాఫ్రికాను169/8కి కట్టడి చేసింది. 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. అంతకుమందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 176/7 పరుగులు చేసింది. అయితే రోహిత్ శర్మ (9), రిషభ్ పంత్ (0), సూర్యకుమార్ యాదవ్ (3)లు స్వల్ప స్కోరుకే ఔట్ అయ్యారు. దీంతో 34 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, అక్షర్ పటేల్‌తో కలిసి జట్టును ఆదుకున్నాడు. ఫలితంగా ఓ దశలో 13.2 ఓవర్లలో 106/3తో నిలిచింది. చివరకు నిర్ణీత 20 ఓవర్లలో 176/7 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 59 బంతుల్లో 76 పరుగులు, అక్షర్ పటేల్ 31 బంతుల్లో 47 రన్స్, శివమ్ దూబే 16 బంతుల్లో 27 రన్స్ చేశారు. ఆస్ట్రేలియా పేరు మీద మాత్రమే ఇన్నాళ్లూ ఉన్న ఈ అత్యధిక ఐసీసీ ఈవెంట్స్ ఫైనల్ రికార్డు భారత్ నిన్న ఇంగ్లండ్ పై విజయంతో సమం చేసింది. అయితే టీ20 వరల్డ్ కప్పును భారత్ గెలిచింది కేవలం ఒక్కసారి మాత్రమే అది కూడా 2007లో. టీ20 వరల్డ్ కప్ ను మొదలు పెట్టిన ఆ ఏడాదే ఫస్ట్ ట్రోఫీని భారత్ కైవసం చేసుకుంది. మహేంద్ర సింగ్ ధోని అనే కెప్టెన్ భారత్ కోసం పుట్టుకొచ్చింది అక్కడి నుంచే. ఆ తర్వాత ఇన్నేళ్లలో ఎప్పుడూ భారత్ మరో కప్పును ముద్దాడలేదు.

# సీబీఐ జ్యుడీషియల్ కస్టడీకి కేజ్రీవాల్

ఆమోదం తెలిపింది. అంతకు ముందు స్పెషల్ జడ్జ్ సునేన శర్మ సీబీఐ పిటిషన్‌పై తీర్పుని రిజర్వ్‌లో ఉంచారు. మూడు రోజుల సీబీఐ కస్టడీ ముగిసిన క్రమంలో మరో 14 రోజులు పొడిగించాలని దర్యాప్తు సంస్థ విజ్ఞప్తి చేసింది. దీన్ని పరిగణనలోకి తీసుకుని అందుకు అంగీకరించింది. కేజ్రీవాల్ తమ విచారణకు సరైన విధంగా సహకరించడం లేదని ఆరోపించింది సీబీఐ. ఇదే విషయాన్ని పిటిషన్‌లో పేర్కొంది. ఏ ప్రశ్న అడిగినా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని అసహనం వ్యక్తం చేసింది. విజయ్ నాయర్‌తో పాటు మరి కొంత మంది ప్రతినిధులతో కేజ్రీవాల్ భేటీ అయ్యారని, కానీ ఆ వివరాలేమీ చెప్పడం లేదని సీబీఐ ఆరోపిస్తోంది. సీబీఐ జ్యుడీషియల్ రిమాండ్ కారణంగా మళ్లీ కేజ్రీవాల్‌ని తిహార్ జైలుకి తరలించనున్నారు. చాలా నెలలుగా ఆయన జైలు నుంచి విడుదలయ్యేందుకు గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. ఇటీవలే బెయిల్ వచ్చినప్పటికీ హైకోర్టు ఆ బెయిల్‌పై స్టే విధించింది. ఫలితంగా ఆయన జైలుకే పరిమితం కావాల్సి వచ్చింది. అటు ఈడీతో పాటు సీబీఐ కూడా విచారణ చేపడుతోంది. లిక్కర్ స్కామ్ కేసులో కేజ్రీవాల్ ప్రధాన సూత్రధారి అని ఈడీ ఇప్పటికే స్పష్టం చేసింది.

# అమరావతి నిర్మాణంలో మరో అడుగు

శాఖమూరు, కొండమరాజుపాలెం సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాన్ని నోటిఫై చేశారు. ఈ ప్రాంతాన్ని ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాల కోసం నోటిఫై చేస్తున్నట్లు సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్ బహిరంగ ప్రకటన జారీ చేశారు. ఈ భూముల్లో సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, ప్రజాప్రతినిధులు, అధికారుల క్వార్టర్స్‌ను నిర్మించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక అమరావతిలో పనులు జోరందుకున్నాయి. ఎన్నికలు ముందు కూడా అమరావతే రాజధాని అని స్పష్టం చేసిన చంద్రబాబు ముఖ్యమంత్రిగానూ అదే మాటను ఉద్ఘాటించారు. సీఎం హోదాలో పోలవరంలో పర్యటించిన చంద్రబాబు ఆ తర్వాత రాజధాని అమరావతిలోనూ పర్యటించారు. శంకుస్థాపన చేసిన ప్రాంతం దగ్గర నుంచి అధికారుల క్వార్టర్స్ వరకూ అన్నిచోట్లను పరిశీలించారు.

ఏపీ అంటే అమరావతి, పోలవరం అని చెప్పిన సీఎం చంద్రబాబు అమరావతి రాజధాని నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే గతంలో అమరావతిలో స్థలాలు కేటాయించిన వివిధ ప్రభుత్వ రంగ సంస్థలను సంప్రదిస్తున్నారు.

2014-19 కాలంలో అమరావతిలో ఏపీ ప్రభుత్వం పలు సంస్థలకు స్థలాలు కేటాయించింది. అయితే వైసీపీ పాలనలో అమరావతి రాజధాని అంశాన్ని పక్కనపెట్టడంతో ఈ స్థలాల్లో ప్రభుత్వ సంస్థలు కార్యాలయాలు ఏర్పాటు చేయలేదు. అయితే తిరిగి అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ఈ ప్రాంతాల్లో తిరిగి కార్యాలయాలు ఏర్పాటు చేయటంపై ప్రభుత్వ సంస్థల ఆసక్తిని తెలుసుకుంటోంది. ఇదే క్రమంలోనే ఇప్పుడు ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాల కోసం 1500లకు పైగా ఎకరాలను నోటిఫై చేశారు.

# మండుటెండలో మీ కష్టాలు చూసి చలించా

ప్రజా సంక్షేమం కోసం తొలి రోజు నుంచే నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. 'ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే పింఛన్ ఒకేసారి రూ.వెయ్యి పెంచి ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది. జులై 1 నుంచి ఇంటి వద్దే పెన్షన్ అందిస్తాం. పింఛన్ల విషయంలో అప్పటి వైసీపీ ప్రభుత్వం మిమ్మల్ని ఎంతో క్షోభ పెట్టింది. ఎన్నికల సమయంలో 3 నెలలు మీ కష్టాలు చూసి చలించిపోయాను. వడగాలులు, మండుటెండల మధ్యలో ఎంతో మంది పింఛన్ దారులు పెన్షన్ సకాలంలో అందక ఎన్నో అగచాట్లు పడ్డారు. ఆ ఇబ్బందులను చూసి ఏప్రిల్ నుంచే పింఛన్ పెంపును వర్తింపచేస్తానని మాట ఇచ్చాను. పింఛన్ల పెంపు వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై నెలకు అదనంగా రూ.819 కోట్ల భారం పడనుంది. ఏప్రిల్, మే, జూన్ నెలలకూ పెంపును వర్తింపచేసి మొత్తం పింఛన్ జులైలో మీకు అందిస్తున్నాం.' అని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.

### ఒకేసారి రూ.7 వేలు

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు తొలి 5 సంతకాల్లో రెండో సంతకం పెన్షన్ల పెంపుపైనే చేశారు. ఒకటో కేటగిరీలోని వృద్ధులు, వితంతువులు ఇతర 11 ఉప కేటగిరీలకు చెందిన వారి పింఛన్ సొమ్ము రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారు. ఏప్రిల్ నుంచే దీన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు మొత్తం 3 నెలలకు సంబంధించి ఎరియర్లతో కలిపి జులైలో ఒకేసారి రూ.7 వేలు అందించనున్నారు. అలాగే, రెండో కేటగిరీలో పాక్షిక దివ్యాంగులకు రూ.3 వేల - రూ.6 వేలు, మూడో కేటగిరీకి సంబంధించి పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ.5 వేల - రూ.15 వేలు, నాలుగో కేటగిరీలోని కిడ్నీ, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచిన పింఛన్ సొమ్ము అందించనున్నారు. జులై 1 ఉదయం 6 గంటల నుంచే లబ్ధిదారుల ఇంటి వద్దే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు పెన్షన్లు అందిస్తారు. ఈ మేరకు ఒక్కో ఉద్యోగి 50 మందికి పెన్షన్లు అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను సీఎస్ నీరభ్ కుమార్ ఇప్పటికే ఆదేశించారు. వీలైనంత వేగంగా ఒకే రోజులో పెన్షన్ల పంపిణీ పూర్తి కావాలని అవసరమైతే మంగళవారం కూడా పంపిణీ చేపట్టాలని నిర్దేశించారు.

### వారికి మాత్రం అకౌంట్లలో..

రాష్ట్రంలో పెరిగిన పింఛన్ల మేరకు 65,18,496 మంది లబ్ధిదారులకు రూ.4,399.89 కోట్లు పంపిణీ చేయనున్నారు. వీరిలో 64.75 లక్షల మందికి ఇంటి వద్ద రూ.4,369.82 కోట్లు ఇంటి వద్ద అందించనుండగా మిగిలిన 43 వేల మంది బయట చదువుకునే దివ్యాంగ విద్యార్థులకు రూ.30.05 కోట్లను నేరుగా వారి అకౌంట్లలోకి జమ చేస్తారు.

### పెన్షన్లు ప్రారంభించింది ఎన్టీఆర్ - అందుకే ఆయన పేరు

సంక్షేమ పాలకుడు, సామాజిక పింఛన్ విధానానికి ఆద్యుడు అయిన స్వర్గీయ ఎన్టీఆర్ పేరును తిరిగి ఈ పింఛన్ల కార్యక్రమానికి పెట్టాము. ఎన్టీఆర్ భరోసా పేరుతో ఇకపై మీ ఇంటి వద్ద సామాజిక పింఛన్ల పంపిణీ జరుగుతుంది. పెరిగిన పింఛనుతో మీకు ఆర్థిక స్వావలంబన, భరోసా లభిస్తుందని ఆశిస్తున్నాము. ప్రజా భద్రత మా బాధ్యత. ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఎప్పుడూ మంచి చేయాలని చూసే ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించమని కోరుకుంటున్నానని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.అందరికీ తన సందేశం చేర్చడంతో పాటు కొంత మంది లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లాలనుకోవడం ఆసక్తికరంగా మారింది.

# డ్వాక్రా సంఘాలకు రేవంత్ సర్కారు శుభవార్త

చేసేందుకు శిక్షణ ఇప్పిస్తారు.
మీ సేవ అధికారుల పర్యవేక్షణలో ఇవి పని చేస్తాయి.

### రెండున్నర లక్షల రుణంతో పాటు శిక్షణ కూడా !

మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చే సంఘాలను ఎంపిక చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం తాజాగా ఆదేశించింది. ఆగస్టు 15నాటికి గ్రామాల్లో మీసేవ కేంద్రాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. మహిళల అభ్యున్నతికి రేవంత్ సర్కార్ పలు కార్యక్రమాలు చేపడుతోంది. ఇటీవల మహిళాశక్తి క్యాంటీన్లను కూడా ప్రారంభించారు. నే ఎస్‌హెచ్‌జీ సభ్యులతో మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయిస్తున్నారు. వరంగల్ పర్యటనలో రేవంత్ రెడ్డి మహిళా శక్తి క్యాంటిన్లను ప్రారంభించారు.

### మహిళా సంఘాలకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రేవంత్ సర్కార్

క్యాంటీన్ విస్తీర్ణంకు అనుగుణంగా ఒక్కోదాంట్లో ఐదు నుంచి 20 మంది సభ్యులు పనిచేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆసక్తి, కష్టపడే తత్వం కలి గిన 50 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులను ఎంపిక చేశారు. శిక్షణ కూడా ఇచ్చారు. ఇప్పుడు మీ సేవ కేంద్రాలను కూడా మహిళా సంఘాలకు కేటాయిస్తూండటంతో.. మహిళలు పెద్ద ఎత్తున ఆర్థికంగా నిలబడే అవకాశం కలుగుతోంది.

# హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ అభివృద్ధి

మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సమావేశంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. టెక్స్‌టైల్ పార్క్ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. టెక్స్‌టైల్ పార్క్ కోసం భూములు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించేందుకు కృషి చేస్తామన్నారు. టెక్స్‌టైల్ పార్కు సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపడుతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

### గ్రేటర్ వరంగల్ అభివృద్ధి పనులపై సమీక్ష

కలెక్టరేట్‌లో ప్లాంటేషన్‌తో పాటు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తామన్నారు.. తర్వాత గ్రేటర్ వరంగల్ అభివృద్ధి పనులపై హనుమకొండ కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. స్మార్ట్‌సిటీ పథకంలో భాగంగా చేపట్టినవి, ప్రగతిలో ఉన్నవి, చేపట్టాల్సిన పనులపై రివ్యూ చేస్తారని తెలిపారు. సమీక్షలో ముఖ్యంగా వరంగల్ పాత మాస్టర్‌ప్లాన్‌ను మార్చాల్సిన అవసరం ఉందని, వరంగల్ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ 2050ని రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో భూగర్భ డ్రైనేజీ, స్మార్ట్ సిటీ పథకంపై అధికారులకు పలు సూచనలు చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంపై కూడా పలు సూచనలు చేశారు. అంతే కాకుండా హైదరాబాద్ తో సమానంగా వరంగల్ ను అభివృద్ధి చేయాలన్నారు. హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### నాలాల ఆక్రమణపై దృష్టి పెట్టాలి

ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్‌టైల్ పార్కుకు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలని సూచించారు.

స్మార్ట్ సిటీ మిషన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై ఇకనుంచి ప్రతీ 20రోజులకోసారి ఇన్ చార్జి మంత్రి సమీక్ష నిర్వహించాలని సీఎం ఆదేశించారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వరంగల్లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# కంటోన్మెంట్ ప్రజల ఏళ్లనాటి కల నెరవేరింది

అధికారాలను జీహెచ్‌ఎంసీకి అప్పగించిందని తెలిపింది. కంటోన్మెంట్ ప్రజల తరపున ప్రజా ప్రభుత్వం సాధించిన విజయం ఇది అని తెలంగాణ కాంగ్రెస్ అభివర్ణించింది. అయితే ఈ విషయంపై ఏళ్లుగా కేంద్రానికి ఇక్కడి ప్రభుత్వాలు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనూ కేంద్రానికి మంత్రి కేటీఆర్ పలుమార్లు లేఖలు రాశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని రహదారుల విస్తరణతో పాటు మూసేసిన పలు రోడ్లను తెరవాలంటూ విజ్ఞప్తులు చేశారు. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ విషయంపై కేంద్రానికి పలుమార్లు విజ్ఞప్తి చేయగా ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది.

# పవర్ కమిషన్‌కు జగదీష్ రెడ్డి లేఖ

ఆనాటి కేంద్ర ప్రభుత్వ విద్యుత్ చట్టం - 2003 ప్రకారం పీజీసీఐఎల్ నిబంధనలకు లోబడే ఈ ఒప్పందాలు జరిగాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఈ ఒప్పందాలు దోహదపడ్డాయే గానీ, వాటి వల్ల ఎలాంటి నష్టం జరుగలేదన్నారు.

### కేసీఆర్ పై నిందలు మోపాలన్న ఉద్దేశంతోనే

ఛత్తీస్‌గఢ్ నుండి 3.90 పైసలకు విద్యుత్ కొనుగోలు చేశామని తెలిపారు. అప్పట్లో ప్రభుత్వ రంగ సంస్థల నుండి రూ.17కు విద్యుత్ కొనుగోలు చేసే పరిస్థితి ఉండేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో విద్యుత్ విషయంలో ఇరుకున పెట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబు కుటిల యత్నాలు చేశారని తెలిపారు. ఏడు మండలాలను ఆంధ్రాకు తీసుకుని సీలేరు పవర్ ప్రాజెక్టును ఏపీలో కలుపుకున్నట్లు ఆరోపించారు. పీజీసీఎల్‌లో వాటా ఉండాలంటే ఏదో ఒక సంస్థతో విద్యుత్ ఒప్పందం ఉండాలన్నారు. తెలంగాణ తీసుకున్నప్పుడే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు కూడా 4.90 పైసలు చెల్లించి విద్యుత్ కొనుగోలు చేశాయని జగదీష్ రెడ్డి వివరించారు. తమ పార్టీ అధినేత కేసీఆర్‌ను నిందించాలన్న ఉద్దేశంతోనే ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

### డిమాండ్ మేరకే ప్రాజెక్టుల నిర్మాణం

రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ డిమాండ్ మేరకు విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. భద్రాద్రి 800 మెగావాట్లతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీ, యాదాద్రి సబ్ క్రిటికల్ టెక్నాలజీతో పవర్ ప్లాంట్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. తక్కువ కాలంలో నిర్మాణం పూర్తి చేస్తామనడంతోనే కొత్తగూడెంలో 800 మెగావాట్ల ప్రాజెక్టు, మణుగూరులో నాలుగు 270 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం బీహెచ్‌ఈఎల్ కు అప్పగించినట్లు జగదీష్ రెడ్డి చెప్పారు. రైతులకు 24 గంటల విద్యుత్, పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్లను దృష్టిలో పెట్టుకొనే నల్గొండ జిల్లా దామరచర్లలో 4వేల మెగావాట్ల అల్ట్రా మెగా పవర్‌ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

### పవర్ కమిషన్ తప్పుడు సంకేతాలిస్తుంది

కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే బొగ్గు కేటాయింపు ఉందన్నారు. ప్రతి పవర్ ప్లాంట్ కచ్చితంగా 10 శాతం విదేశీ బొగ్గును వాడాలని కేంద్రం రూల్ పెట్టిందన్నారు. సింగరేణి బొగ్గు ఉండటం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున తాము ఒప్పుకోలేదన్నారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని తక్కువ రేటుకు ఇస్తే ఏపీ ప్రభుత్వం ఎక్కువ రేటుకు ఇచ్చిందన్నారు. విద్యుత్ విచారణ కమిషన్ ప్రజలకు తప్పుడు సంకేతం ఇచ్చే ప్రయత్నం చేసిందని జగదీష్ రెడ్డి ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్లలో రూ.6000 కోట్ల నష్టం జరిగిందని తప్పుడు ప్రచారం చేశారన్నారు. ఛత్తీస్‌గఢ్ నుండి కేసీఆర్ ఒక్కరే ఒప్పందం కుదుర్చుకోలేదని కేసీఆర్, రమణ్ సింగ్ ల మధ్య విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం జరిగిందన్నారు. విచారణ కమిషన్ సరిగా లేదని తను రాసిన లేఖలో పేర్కొన్నట్లు తాను రాసిన లేఖలో పేర్కొన్నట్లు జగదీష్ రెడ్డి తెలిపారు.

# అంజన్న సన్నిధిలో అంజనాదేవి సుతుడు

కల్యాణ్ ప్రస్తుతం వారాహి అమ్మవారి దీక్షలో ఉన్నారు. ఆయన గతంలోనూ కొండగట్టు వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. హైదరాబాద్ శివారులోని తుర్కపల్లిలో పవన్ కళ్యాణ్ ను చూసేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు. ఆపై సిద్దిపేట జిల్లా ములుగు మండలం ఒంటిమామిడి వద్ద జనసేన అధినేతకు అభిమానుల నుంచి ఘనస్వాగతం లభించింది. అక్కడ పవన్ కళ్యాణ్ ని అభిమానులు గజమాలతో సత్కరించారు. అభిమానులు అందించిన వీరఖడ్గంతో పవన్ కళ్యాణ్ ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. కాగా, పవన్ రాకతో కొండగట్టులో కోలాహలం మిన్నంటింది. ఆలయం వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న అభిమానులు నినాదాలతో హోరెత్తించారు. అందరికీ అభివాదం చేస్తూ పవన్ ముందుకు సాగారు.


## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ .



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి డి శ్రీనివాస్ హఠాత్ మరణంతో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ బంజారా హిల్స్ లోని తన నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని తెలుగు రాష్ట్రాల్లో విస్తరింపజేసిన కీలక నేతల్లో డి. శ్రీనివాస్ ఒకరు అని స్మరించుకున్నారు. రాజకీయ దురందుడు, ఉన్నత విద్యావంతుడు, బడుగుల సంక్షేమం కోసం ఆయన కృషి చేశారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్లో డీఎస్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.2004,2009 సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడంలో రాజశేఖర్ రెడ్డితో కలిసి డీఎస్ కీలక పాత్ర పోషించారు.సుదీర్ఘ కాలం కాంగ్రెస్కు డీఎస్ విశిష్ట సేవలు అందించారని తెలిపారు. డి.శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

# రైతుబంధు పథకంపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ

**- సభకు హాజరైన పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి**



మంథని ( ప్రశ్న న్యూస్) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ., మంథని కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం రైతు బంధు పథకంపై ప్రత్యేక మహా సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సహకార శాఖ సూపరింటెండెంట్ సువర్ణ, మానిటరింగ్ అధికారి ముఫాసిర్ అహ్మద్, ఏఓ శ్రీకాంత్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పంట కాలానికి గానూ రూ.7500 చొప్పున రైతులకు ఆర్థిక సహాయం చేయుటకు గానూ సహకార సంఘ సభ్యులు, రైతుల నుండి అభిప్రాయ సేకరణ వ్రాత పూర్వకంగా తీసుకున్నట్లు పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి తెలిపారు. ఐదెకరాలలోపు సీలింగ్ విధించి రైతు భరోసా ఇవ్వాలని కొంతమంది, 10 ఎకరాలలోపు ఇవ్వాలని మరికొంత మంది , గుట్టలు, ఎస్ఆర్ఎస్పి భూములకు ఇవ్వొద్దని ఇంకొంతమంది, గత ప్రభుత్వం ఇచ్చినట్లు ఇవ్వాలని, సాగు చేసిన భూ విస్తీర్ణానికే ఇవ్వాలని, 3ఎకరాలలోపు ఇవ్వాలని, ఐటి చెల్లించేవారికి, చిన్న రైతులకు ఇవ్వాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్ రెడ్డి, డైరెక్టర్ ఆకుల రాజబాపు, కొత్త శ్రీనివాస్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ఏఈఓలు శివకుమార్, మధుకర్, సుధీర్, సంఘ సభ్యులు, రైతులు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆ శుభవార్త ముందే
# పంచుకుంటా: విక్కీ కౌశల్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ప్రెగ్నెంట్ అంటూ కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై ఆమె భర్త విక్కీ కౌశల్ స్పందించారు. తన కొత్త చిత్రం ప్రమోషన్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ రూమర్ గురించి మాట్లాడారు. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అని చెప్పారు. ఇక పెళ్లి తర్వాత తనలో వచ్చిన మార్పులపై విక్కీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పెళ్లి తర్వాత ప్రతిఒక్కరిలో మార్పు వస్తుంది. మరో వ్యక్తితో కలిసి జీవితాన్ని ప్రారంభించడం చాలా పెద్ద విషయం. అప్పటివరకు మన కోసం ఆలోచిస్తాం.. వివాహం అనంతరం ఇద్దరి గురించి ఆలోచించాలి. ప్రతీ నిర్ణయం ఇద్దరికీ అనుగుణంగా తీసుకోవాలి. నా 36 ఏళ్ల జీవితంలో మొదటి 33 ఏళ్ల కంటే గత రెండున్నరేళ్లలోనే ఎంతో ఉన్నతంగా ఆలోచించడం ప్రారంభించాను. వివాహం తర్వాత ఎన్నో విషయాల్లో మార్పు వచ్చింది' అని చెప్పారు. కత్రినా - విక్కీలు 2021డిసెంబర్‌లో ఒక్కటైన విషయం తెలిసిందే. విక్కీ కౌశల్ త్వరలోనే 'బ్యాడ్ న్యూజ్'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆనంద్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో త్రిప్తి దిమ్రి, అమీ విర్క్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. వాస్తవిక సంఘటనల ఆధారంగా రానున్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్ జులై 19న ప్రేక్షకుల ముందుకురానుంది.

## కల్కి పార్ట్-2 కోసం
# వేచిచూస్తున్నా: తలైవా

### - అద్భుతంగా ఉందటంటూ నాగార్జున కితాబు



నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాపై సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను ఉద్దేశిస్తూ అగ్ర కథానాయకులు రజనీకాంత్,నాగార్జున పోస్ట్‌లు పెట్టారు. చాలా అరుదుగా సినిమా విషయాలపై పోస్ట్ పెట్టే రజనీ 'కల్కి' చిత్రబృందంపై ప్రశంసలు కురిపించడంతో ప్రభాస్ అభిమానులు సంబరపడుతున్నారు. కల్కి' అద్భుతంగా ఉంది. ఇండియన్ సినిమాను నాగ్‌అశ్విన్ మరో స్థాయికి తీసుకెళ్లారు. ఇందులో నటించిన వారికి, ఈ సినిమా కోసం పనిచేసిన అందరికీ శుభాకాంక్షలు. దీని రెండోభాగం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా' అని రజనీకాంత్ పేర్కొన్నారు. ఈ పోస్ట్‌కు దర్శకుడు నాగ్ అశ్విన్ రిప్లై ఇస్తూ.. మాటలు రావడం లేదన్నారు. టీమ్ అందరి తరఫున కృతజ్ఞతలు చెప్పారు. నాగార్జున కూడా సోషల్ మీడియా వేదికగా టీమ్‌కు అభినందనలు తెలిపారు. 'నాగ్ అశ్విన్ మిమ్మల్ని ఒకసారి కలవాలి. అమితాబ్ మీరు అసలైన మాస్ హీరో.. మీ నటనతో మరోసారి ఆశ్చర్యపరిచారు. పార్ట్2లో కమల్ హాసన్‌ని చూడడం కోసం వేచిచూస్తున్నా. ప్రభాస్ నువ్వు మరోసారి సత్తా చాటావు. దీపికా చాలా అద్భుతంగా నటించారు. మీరంతా కలిసి ఇండియన్ సినిమా స్థాయిని మరోసారి నిరూపించారు' అని ప్రశంసించారు. మరోవైపు 'కల్కి'పై ప్రశంసలు కురిపిస్తూ హాలీవుడ్ మీడియా కథనాలు రాసింది. ప్రముఖ హాలీవుడ్ మీడియా సంస్థ డెడ్ లైన్ 'కల్కి' అద్భుతంగా ఉందని పేర్కొంది. దీంతో ప్రభాస్ అభిమానులు ఈ విశేషాలను షేర్ చేస్తున్నారు.

# మహాభారత పాత్రల వక్రీకరణ

### - కల్కి సినిమాపై ప్రేక్షకుల్లో అసహనం



సినిమాల్లో కొన్నిసార్లు లాజిక్ ఉండదు. లాజిక్ లేకుండా కథలు సాగుతాయి. అయితే పురాణాల నుంచి తీసుకున్న కథల విషయంలోనూ ఇదే జరుగుతోంది. కల్కి విషయంలోనూ ఇదే జరిగింది. ఈ సినిమా తీయడానికి తనకి భారతీయ పురాణాలు స్ఫూర్తి అని చెప్పారు దర్శకుడు నాగ్ అశ్విన్ పలు సందర్భాల్లో. ఈ సినిమా కథ మొదలవడం ద్వాపరయుగంలో మహాభారత సంగ్రామం అయిన తరువాత శ్రీకృష్ణుడు, అశ్వద్ధామకి శాపం ఇస్తాడు. అలాగే అశ్వద్ధామ చేసిన పాపం పోవాలంటే కలియుగంలో కల్కిగా పుడతాను, అప్పుడు నువ్వు ఆ బిడ్డని కాపాడాలి అని కూడా చెప్తాడు కృష్ణుడు. ఇక కథ కలియుగంకి వస్తుంది. దీపికా పదుకోన్ గర్భంలో పెరుగుతున్న బిడ్డ కల్కి అవతారమని అశ్వద్ధామ (అమితాబ్ బచ్చన్) ఆ బిడ్డని కాపాడటానికి సర్వప్రయత్నం చేస్తూ ఉంటాడు. చివర్లో విలన్స్ పైచేయిగా అనిపించినప్పుడు భైరవ పాత్రలో వున్న ప్రభాస్‌ని కర్ణుడిగా చూపించి, అశ్వద్ధామకి సహాయం చెయ్యడానికి వస్తాడు. అదే సమయం లో కురుక్షేత్ర యుద్ధంలో కర్ణుడితో యుద్ధం చేస్తున్న అర్జునుడు కర్ణుడు ధాటికి తట్టుకోలేక అతని రథం కొంచెం వెనక్కి వెళు తుంది, ఎందుకంటే కర్ణుడి ప్రభావం తట్టుకోలేక అర్జునుడు వెనకడుగు వేసినట్టుగా చూపిస్తారు. ఈ సినిమా చూసి బయటకి వచ్చిన ప్రేక్షకులకి మాత్రం ఇది మింగుడు పడటం లేదు. ఎందుకంటే కర్ణుడు, అశ్వద్ధామ ఎక్కడ స్నేహం కలిపారు, ఏ భారతంలో చెప్పారు? అలాగే అర్జునుడిపై కర్ణుడిని గొప్ప వీరుడుగా చూపించాడు. ఇది కూడా భారతంలో ఎక్కడ వుంది? మరి ఏ పురాణాలు నాగ్ అశ్విన్ చదివారు అని బయటకి వచ్చిన ప్రేక్షకులు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. మహాభారతంలో కర్ణుడు గొప్ప వీరుడే, కానీ అర్జునుడి కన్నా కాదు. కర్ణుడు ఎంత గొప్ప దానాలు చేసినా, గొప్ప వీరుడైనా అధర్మంవైపు వుండి యుద్ధం చేశాడు. అలాగే అర్జునుడి చేతిలో కురుక్షేత్రం కన్నా ముందు చాలాసార్లు ఓడిపోయాడు. అనేక సందర్భాల్లో కర్ణుడిపై అర్జునుడిదే పైచేయి అవుతుందన్నది మహాహభారత కథ. కర్ణుడు ఓడిపోతూ ఉంటాడు, అంతేకానీ కర్ణుడు ఎప్పుడూ గెలవలేకపోయాడు. ఇక కర్ణుడికి గురువైన ద్రోణాచార్యుడుపై కూడా గురుభక్తి లేదు. ఎన్నోసార్లు ద్రోణాచార్యుడుని అధిక్షేపించాడు కర్ణుడు, అశ్వద్ధామకి కూడా అందుకే కర్ణుడు అంటే పడదు. కర్ణుడు మాటలు విని దుర్యోధనుడు పాడైపోతున్నాడు అని అశ్వద్ధామ కూడా ఎన్నోసార్లు హెచ్చరించాడు. అందువలన అశ్వద్ధామకి, కర్ణుడికి స్నేహం ఎక్కడా వున్నట్టుగా భారతంలో లేదు. అశ్వద్ధామకి పాండవులపై కోపం ఎప్పుడు వచ్చిందంటే, తన తండ్రి ద్రోణాచార్యుడని అన్యాయంగా చంపారని అతను భావించాడు. దృష్టద్యుమ్నుడు కత్తితో ద్రోణాచార్యుడు తల నరుకుతాడు, అది చూసి అశ్వద్ధామ పగ పెంచుకుంటాడు. అయితే ఎక్కడా కూడా కర్ణుడికి, అశ్వద్ధామకి స్నేహం ఉందని మాత్రం చెప్పలేదు.

అలాగే అర్జునుడు కన్నా కర్ణుడు ఎందులోనూ సమానుడు కాదు. మరి నాగ్ అశ్విన్ ఎక్కడ పురాణాలూ చదివాడో అర్ధం కావటం లేదని ప్రేక్షకులు తలలు పట్టుకుంటున్నారు. అర్జునుడిపై కర్ణుడిని ధీరోదాత్తముగా చూపించడం ప్రేక్షకులకి ఒక పట్టాన మింగుడు పడటం లేదు.

# కల్కి పార్ట్-2 కూడా ఉంటుందన్న అశ్వినీదత్

### - వచ్చే ఏడాదికల్లా సిద్ధం చేస్తామని వెల్లడి

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది 'కల్కి 2898 ఏడీ'. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం రెండు రోజుల్లో రూ.298.5 కోట్లు వసూలుచేసింది. రూ.500 కోట్లు నేడో, రేపో దాటడం ఖాయమైపోగా, రూ.1000 కోట్ల వైపు వడివడిగా అడుగులు వేస్తుందని సినీవర్గాలు అంచనా వేస్తున్నాయి. 'కల్కి' విజయపథంలో నడుస్తున్న సందర్భంగా చిత్ర నిర్మాత అశ్వనీదత్ మీడియాతో మాట్లాడారు. ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపిక పదుకొణె వంటి అగ్రతారలపై ఉన్న నమ్మకంతోనే 'కల్కి'ప్రాజెక్ట్ మొదలుపెట్టడానికి కారణమని తెలిపారు. ముఖ్యంగా నాగ్ అశ్విన్ విజువలైజేషన్‌కు హ్యాట్సాఫ్ చెప్పాలన్నారు. మహానటి' చేసిన తర్వాత ఎంత పెద్ద సినిమా అయినా తీయగలడన్న నమ్మకం కలిగింది. అదే మా అమ్మాయిలకు చెప్పా. అతడు ఏ స్జబెక్ట్ చెప్పినా వద్దని చెప్పకుండా ముందుకువెళ్లమని చెప్పా. కల్కి' చూసిన సినీ పెద్దలంతా నాగ్ అశ్విన్ టేకింగ్‌ను మెచ్చుకుంటున్నారు. అమితాబ్ పాత్ర విషయంలోనూ నాగీ అనుకున్నది అనుకున్నట్లుగా తీశాడు. ప్రచార కార్యక్రమాల్లో ఆయన నా కాళ్లకు నమస్కారం పెట్టడంతో ఒక్కసారిగా షాకయ్యా. ఇక కృష్ణుడి పాత్రకు ముందుగా ఎవరినీ అనుకోలేదు. అందుకే సినిమాలోనూ ఆ పాత్ర ముఖాన్ని రివీల్ చేయలేదు. ఈ మూవీ మొదలుపెట్టే ముందు లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావుతో మాట్లాడాం. ఆయన కొన్ని చక్కటి సూచనలు చేశారు. అవి సినిమాకు హెల్ప్ అయ్యాయి. ఇక బుజ్జి కాన్సెప్ట్ అంతా నాగ్ అశ్విన్‌దే. సుప్రీం యాస్కిన్ పాత్ర కోసం తొలుత




కమల్‌హాసన్‌ను అనుకోలేదు. అర్జునుడిగా విజయ్ దేవరకొండ సహా మిగిలిన వాళ్లందరినీ మొదటినుంచే అనుకున్నాం. సినిమా కథా చర్చల్లో ఉండగానే రెండు భాగాలుగా చేయాలన్న ఆలోచన వచ్చింది. ఎప్పుడైతే కమల్‌హాసన్ ఇందులో భాగం అయ్యారో అప్పుడే రెండు భాగాలు చేయాలని కచ్చితంగా నిర్ణయం తీసుకున్నాం. కల్కి పార్ట్-2కు సంబంధించి కొంతమేర చిత్రీకరణ పూర్తయింది. కొన్ని కీలక సన్నివేశాలు, వీఎఫ్ఎక్స్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అందుకు ఏడాదిపైనే పట్టొచ్చు. రెండో భాగం విడుదలపై ప్రస్తుతానికి ఎలాంటి తేదీ అనుకోలేదు. వచ్చే ఏడాది ఇదే సమయానికి రావచ్చు. 'కల్కి2' వరకే కథ అనుకున్నాం. పార్ట్-3గురించి ఇంకా ఏమీ అనుకోలేదన్నారు. మా టీమ్ అంతా విజయాన్ని ఆస్వాదిస్తోంది. సినిమా షూటింగ్ సమయంలో ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందీ పడలేదు. సినిమా కోసం రూ.600 కోట్లు పెట్టే ధైర్యం ఇచ్చింది ప్రభాస్, కమల్, అమితాబ్ బచ్చన్‌లే. సెకండాఫ్‌లో కమల్‌హాసన్ పాత్ర కచ్చితంగా బీభత్సం సృష్టిస్తుంది. ఆయన నటన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇన్నేళ్ల కెరీర్‌లో నాతో కలిసి పనిచేసిన నటీనటులు, టెక్నీషియన్‌లకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అశ్వినీదత్ అన్నారు.

## సినిమాటిక్ యూనివర్స్ చిత్రాలపై ఆసక్తి

పాన్ ఇండియాలానే 'సినిమాటిక్ యూనివర్స్' పదం చిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తోంది. ఓ సినిమా కథా ప్రపంచాన్నో, అందులోని పాత్రలనో మరో సినిమాలో కొనసాగించడమే యూనివర్స్. హాలీవుడ్‌లో మొదలైన ఈ ట్రెండ్‌ను బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్ ఫాలో అవుతున్నాయి. ఆ కాన్సెప్ట్‌ను దక్షిణాది చిత్ర పరిశ్రమకు పరిచయం చేసిన క్రెడిట్ దర్శకుడు లోకేశ్ కనగరాజ్÷-కు దక్కుతుంది. 'ఖైదీ' (2019), 'విక్రమ్' (2022) సినిమాలు ఆ కోవకు చెందినవే. 2008లోనే ఆ సాహసం చేయాలని ప్రయత్నించారు డైరెక్టర్ శంకర్. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. 'రోబో' చిత్రీకరణ సమయంలో సినిమాటిక్ యూనివర్స్ ఆలోచన వచ్చిందని శంకర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. 'భారతీయుడు', 'ఒకే ఒక్కడు', 'శివాజీ'లోని హీరోల పాత్రలను కలుపుతూ ఓ ప్రాజెక్టు తీయాలనే ఆసక్తి కలిగింది. వెంటనే తన అసిస్టెంట్ డైరెక్టర్లను పిలిచి ఆ విషయం చెప్పా. ఏం సమాధానం ఇవ్వకుండా నవ్వారు. అది వారికి నచ్చలేదని అర్థం చేసుకున్నా. తర్వాత కుటుంబ సభ్యులు, స్నేహితులకు వివరించా. వారి నుంచీ ఆశించిన స్పందన రాలేదు. వారంతా సపోర్ట్ చేయకపోవడంతో తనఆలోచనే కరెక్ట్ కాదేమోనని ఊరుకున్నా. కొన్నాళ్ల తర్వాత 'అవెంజర్స్' మూవీ చూశాక.. 'భవిష్యత్తులో మీకు కొత్త తరహా కాన్సెప్ట్‌లతో సినిమా తీయాలనిపిస్తే వెంటనే తీసేయండి. లేదంటే ప్రపంచంలో ఎవరో ఒకరు తీసేస్తారు' అని నా అసిస్టెంట్లకు చెప్పా' అని తన తాజా చిత్రం 'భారతీయుడు 2' ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో శంకర్ వివరించారు. ఒకవేళ ఆయన అనుకున్నది సాధ్యమై ఉంటే 'శంకర్ సినిమాటిక్ యూనివర్స్' ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఫస్ట్ యూనివర్స్‌గా నిలిచి ఉండేది. ఆ మూడు సినిమాలు, అందులోని కథానాయకుల పాత్రలు ప్రేక్షకులపై మంచి ప్రభావం చూపిన సంగతి తెలిసిందే.

# పూర్తి కావస్తున్న హరిహరవీరమల్లు


పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న పీరియాడికల్ చిత్రం 'హరిహర వీరమల్లు' 'ధర్మం కోసం యుద్ధం' అనేది ఉపశీర్షిక. తొలుత ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఆయన మరో చిత్రంతో బిజీగా ఉండటం వల్ల ఆయన పర్యవేక్షణలో జ్యోతి కృష్ణ సినిమాను పూర్తి చేయనున్నారు. మెగా సూర్య మూవీస్ పతాకంపై ఎ.ఎం.రత్నం ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన గ్లింప్స్ టీజర్స్, పోస్టర్స్ విపరీతంగా సినిమాకు హైప్ ఇచ్చాయి. సినిమా ఆగిపోయిందని, షూటింగ్ జరగడం లేదని ఎన్ని ప్రచారాలు జరిగినా సినిమాకు క్రేజ్ మాత్రం తగ్గలేదు. నెగటివ్‌గా పబ్లిసిటీ జరిగిన ప్రతిసారీ చిత్రం బృందం అప్‌డేట్ ఇస్తూనే ఉంది. ఇప్పటికే ఈ చిత్రం 50 శాతానికి పైగా చిత్రీకరణ పూర్తయింది. పవన్ కల్యాణ్ చేయాల్సింది 20 నుంచి 25 రోజులు మాత్రమే. తాజాగా ఈ చిత్రం గురించి నిర్మాత ఎ.ఎంరత్నం లేటెస్ట్ అప్‌డేట్ ఇచ్చారు. ఓ మీడియాతో మాట్లాడిన ఆయన సినిమా విశేషాలను వెల్లడించారు. 'పవన్ కల్యాణ్ షూటింగ్ చాలావరకూ పూర్తయింది. ఇంకో 20-25 రోజులు ఆయన షూటింగ్ చేస్తే సినిమా పూర్తవుతుంది. అది కూడా ఆయన వీలునుబట్టి త్వరలోనే పూర్తి చేసే ఎ÷-లాన్ చేస్తున్నారు. అమెజాన్ ఓటీటీ హక్కులు తీసుకుంది. వారి అగ్రిమెంట్ ప్రకారం సినిమా అక్టోబర్‌లో విడుదల కావాలి. వాళ్లని రిక్వెస్ట్ చేసి విడుదల కాస్త వెనక్కి తీసుకెళ్తాం. ఈ ఏడాదిలోనే సినిమాను విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. మాగ్జిమం డిసెంబర్‌లో సినిమా ప్రేక్షకుల ముందుకొస్తుంది. షూటింగ్ పెండింగ్ ఉన్నా సినిమా పని




జరుగుతూనే ఉంది. మచిలీపట్నం పోర్ట్ సీక్వెన్స కొన్ని సీన్స ఉన్నాయి. ఆ సన్నివేశాల సీజీ బావుండాలని ఇరాన్లో చేయిస్తున్నాం. కుస్తీ ఎపిసోడ్ బెంగళూరులో సీజీ చేస్తున్నారు. ఛార్మినార్ సన్నివేశాలను హైదరాబాద్‌లోనే చేయిస్తున్నారు. సినిమా చూస్తున్న ఆడియన్స్ ని పీరియాడికల్ అట్మాస్ఫియర్‌కు సినిమా తీసుకెళ్తుంది. ఇందులో పవన్ కల్యాణ్ చేసే వీరోచిత పోరాటాలు ఆకట్టుకుంటాయని అన్నారు. ఖజీలిని.తూణఇందులో పవన్ కల్యాణ్ పేదల పక్షాన పోరాడే యోధుడిగా కనిపిస్తారు. 17వ శతాబ్దం మొగల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తీసుకురానున్నారు. మొదటి పార్ట్‌ను 'స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల చేయనున్నారు. 'ధర్మం కోసం యుద్ధం' అనేది ఉపశీర్షిక. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయిక. బాబీ దేవోల్, సునీల్, నోరా ఫతేహి తదితరులు కీలక పాత్రధారులు. ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# మాటలతో గారెడి, మార్కెట్లో దోపిడి

- పగిలిన పాపాల చిట్టా,
- వెలుగులోకి నయవంచకుని లీలలు
- నాలుగు దశాబ్దాల చరిత్రలో ఫస్ట్ టైం ఇంత నీచనికృష్టిన్ని చూడలేదంటున్న ఆనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు
- ట్రేడర్స్ వ్యక్తి గత విషయాలను వదలని నయవంచకుడు.
- నా డబ్బులే గోవా, దుబాయ్ అంటూ ఆఫర్లు
- ఆడవాళ్లను లొంగదీసుకొవడంలో అయ్యాగారు దిట్ట






**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులల్లో కంటికి కనపడని అవినీతి దందా చేసే అధికారులు ఇద్దరే ?, ఒకరు యార్డు పరిధిలో తప్పులు చేస్తే, మరొకరు ప్రధాన కార్యాలయంలో ఉన్నత అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఓ మేధావి, చర్యలు తీసుకోవాల్సింది పోయి అతనికి వత్తాసు పలుకుతూ,మద్దతుగా నిలిచి , అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ వ్యక్తి సమాచారం తనపై ఉన్న ఉన్నత అధికారుల దృష్టికి పోకుండా జాగ్రత్తలు తీసుకుంటాడు.అలాగే అతని పై ఉన్న అవినీతి ఆరోపణలు మరే ఇతర అధికారుల పై లేవు అంటే అర్థం చేసుకోవాలి.సార్ పాపాల చిట్ట ఎంత పెద్దదో. రాష్ట్రంలో మారుమూల గ్రామాల్లో ఉన్న మార్కెట్ యార్డులో సైతం లక్షల రూపాయలు కొల్లగొట్టే కాలాంతకుడు ఈ అధికారి ? నగరం నడిబొడ్డున ఉన్న మలకపేట్ గ్రేన్ మర్చెంట్ మార్కెట్ యార్డు సుమారు 40 ఎకరాలు ,8 ఎకరాల పై చిలుకు గ్రేన్ మర్చెంట్ ది. దానితో పాటు మిగిత 32 ఎకరాల భూమిని ఇతర వ్యాపారల నిమిత్తం కోసం ప్రభుత్వం 99 ఏళ్ల లీజుకు ఇచ్చారు.మలకపేట్ గ్రేన్ మార్కెట్ యార్డును అధికారులు పటాన్ చెరువుకి తరలిస్తే,కర్మకొద్ది ఆ సమయంలో ప్రపంచాన్నే కబలిస్తున్న "కరోనా వైరస్" అలాంటి పరిస్థితుల్లో కూడా కమీషన్ ఏజెంట్లు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రైతులను, ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఖరిదారులకు అందుబాటులో ఉన్నారు. ఎలాంటి లాభం లేకుండా వ్యాపార సముదాయాలు నిర్వహించారు.అదికదా మానవత్వం కల్గి ఉన్న ట్రేడర్స్ కి పిడుగు పడినట్లు నరరూప రాక్షసుడు పటాన్ చెరువుకి దాపురించిడని ప్రతి కమీషన్ ఏజెంట్ నోట ఇదే మాట.అసలే వ్యాపారం అంతంత మాత్రమే, మౌళిక సదుపాయాలు శూన్యం ఇలాంటి సమయంలో ఉన్నత శ్రేణి అధికారి దోపిడికి అంతులేకుండా పొయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పటాన్ చెరువు ట్రేడర్స్, కమీషన్ ఏజెంట్లు.ఉన్నత అధికారులు యార్డుకు వచ్చిన దాఖలాలు ఉండవు, వచ్చిన చూసి చూడనట్టు వ్యవహరిస్తారు.పటాన్ చెరువు మార్కెట్ సూపర్వైజర్ స్థానంలో ఉన్న మహబూబ్ 2021 వార్షిక సంవత్సరంలో పటాన్ చెరువు మార్కెట్ యార్డుకి మూడు కోట్ల రూపాయలు ఆదాయాన్ని ఖజానాకు జమ అయ్యేటట్లు అహర్నిశలు కృషి చేశారు. ఆయన మూడేళ్లుగా మార్కెట్లో విధులు నిర్వహిస్తు ప్రస్తుతం మార్కెట్లో వార్షిక ఆదాయం సుమారు ఏడు కోట్లు పై మాటే జమ అవుతుంది అంటే ఆషామాషీ వ్యవహారం కాదు

ఇలాంటి నిజాయితీ, నిష్పక్షపాతంగా వ్యవహరించే అధికారులను ప్రభుత్వం, ఉన్నత అధికారులు ప్రత్యేకంగా అభినందించాలి.కానీ ఉన్నత శ్రేణి అధికారులు ఇలాంటి అనుభవం ఉన్న వారిని ప్రొత్సహిస్తే మార్కెట్ యార్డు మరింత అభివృద్ధి చెందుతుంది.కానీ వచ్చిన సెక్రటరీ చేసే అరాచకాలు వల్ల యార్డు పరువూ ప్రతిష్ఠ కి బంగం కల్గుతుంది.ఇదిలా ఉంటే షాపు నెంబర్ 5: పటాన్ చెరువు మార్కెట్ యార్డులో "ధనలక్ష్మి కమీషన్ ఏజెంట్" యాజిమాని శ్రీనివాస్ రెడ్డిని భయభ్రాంతులకు గురి చేసి తొంభై వేలు రూపాయలు సెక్రటరీ వసూలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.ఇలా మొదలుపెడుతే ఒకటి కాదు రెండు కాదు ఏకంగా చాంతాడంత పాపం లిస్టు అయ్యగారిది మార్కెట్లో నెలకొంది.అధికారులు ట్రేడర్స్ ని కంటికి రెప్పలా చూసుకుంటే మార్కెట్ యార్డును ఆసియాలోనే అతిపెద్ద యార్డుగా గుర్తింపు పొందే విధంగా వ్యవహరిస్తారు.

## మాటలు తూటాలు

ఉన్నత శ్రేణి అధికారి అంటే హెూదా తగ్గటు హుందాతనంగా వ్యవహరించాలి, అప్పుడే గౌరవంతో పాటు విలువ పెరుగుతుంది.కానీ పటాన్ చెరువు మార్కెట్ యార్డు సెక్రటరీ మాత్రం వీటన్నింటికీ భిన్నంగా వ్యవహరిస్తున్నారు. కార్యాలయంలో కింద స్థాయి సిబ్బందే కావచ్చు, యార్డుకు వచ్చిన రైతులు, కమీషన్ ఏజెంట్లు ఎవరైతే నాకేంటి అంటూ ఆయన వ్యవహార శైలి చూసి భయపడుతున్నారు. అదిగాక అసభ్య పదజాలంతో విరుచుకుపడుతారు.ఒక్కసారి అధికారిని కలిసిన వారు మరొసారి కలువాలంటే అసహ్యించుకునే విధంగా ఆయన ప్రవర్తన ఉంటుంది. మార్కెట్లో ట్రేడర్లు మాకొద్దు బాబోయ్ ఇలాంటి అధికారి. ఒకవేళ ఉన్నత అధికారులు ఈ సెక్రటరీనే కొనసాగిస్తే మాత్రం షాపులు మూసి తాళాలు వేసి అధికారులకు అప్పజెప్పుతామని యార్డులో గుసగుసలు వినిపిస్తున్నాయి.కొంతమంది అయితే ఇప్పటికైనా డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ అధికారులు మొద్దు నిద్ర లేచి వాస్తవాలు తెలుసుకొని కమీషన్ ఏజెంట్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## అసోసియేషన్‌లో బాలాజీ ఫిర్యాదు

అభం,శుభం తెలియని నాకు మార్కెట్ సెక్రటరీ భయభ్రాంతులకు గురి చేస్తూ అడిగినంత చెల్లించాల్సిందే నంటూ వత్తిడి తెస్తున్నారు.రెండన్నర దశాబ్దాలుగా ఎటువంటి మచ్చ లేకుండా,మార్కెట్ ఫీజు, అసెస్మెంట్ ఫీజు ఎలాంటి బకాయిలు లేకుండా మార్కెట్ యార్డుకి చెల్లిస్తువారిలో నేను ఒక్కడిగా నిలిచాను.కానీ నేను చేయ్యరాని తప్పు చేసినట్లు, అలాగే తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖకు ప్రతి మార్చి మాసంలో రూపాయి బకాయి లేకుండా సమయానికి ఐటీ పన్ను చెల్లిస్తున్నాను.ఈ నేపథ్యంలో పటాన్ చెరువు మార్కెట్ యార్డు సెక్రటరీ విజిలెన్స్ అధికారుల దృష్టిలో నేనున్నాను అంటూ ముప్పై లక్షలు ఇస్తే ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండ చూసుకుంటానని, ఒకవేళ అడిగిన డబ్బు ఇవ్వకపోతే నీకు ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.దయచేసి ఆనియన్ అసోసియేషన్ ద్వారా నాకు న్యాయం చేయాలని కమిటీని విజ్ఞప్తి చేసిన బాలాజీ.

## సెక్రటరీకి నోటీసులు..?

"ప్రజా ప్రశ్న"దినపత్రిక లో ప్రచురితమైన "పటాన్ చెరువు మార్కెట్ యార్డులో నేనే రాజు నేనే మంత్రి" కథనం చూసిన రీజినల్ డిప్యూటీ డైరెక్టర్, డిపార్ట్మెంట్ విజిలెన్స్ అధికారి:పద్మ హర్ష సుమోటగా స్వీకరించి పటాన్ చెరువు మార్కెట్ అధికారికి పేపర్లో వచ్చిన కథనంపై వివరణ వారం రోజుల్లో ఇవ్వాలని నోటీసులు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

అలాగే ఈ అధికారికి తెలంగాణ రాష్ట్రంలో ఐదు జిల్లాలు నిజామాబాద్, మెదక్, కరీంనగర్, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల పరిధిలో వచ్చే మార్కెట్ యార్డుల సెక్రటరీలు ,సిబ్బంది ఎలాంటి వారైనా 1969 వ్యవసాయ శాఖ చట్టం ప్రకారం నియమ నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలి అంతే గానీ అధికార దుర్వినియోగం చేస్తే యుద్ధప్రాతిపదికన అధికారుల పై, సిబ్బంది పై చర్యలు తీసుకునే అధికారం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్,డిపార్ట్మెంట్ విజిలెన్స్ అధికారికి ఉంది.
ఈ నేపథ్యంలో ఈ అధికారి యుద్ధ ప్రాతిపదికన పటాన్ చెరువు మార్కెట్ యార్డు ఉన్నత శ్రేణి అధికారి ఎల్ శ్రీనివాస్ కి నోటీసులు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

**(పేపర్లో వచ్చిన కథనానికి సమాధానం వారం రోజుల్లో తెలియజేయాలని)**

## పొంగుతున్న డ్రైనేజీ పట్టించుకోని అధికారులు

- సమస్యలకు నిలయంగా మల్లాపూర్ డివిజన్
- కార్పొరేటర్ ఉండి కూడా సమస్యలు తీర్చలేని దుస్థితి



**నాచారం (ప్రశ్న న్యూస్)** మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఎక్కడపడితే అక్కడ సమస్యలు దర్శనమిస్తున్నాయి. ఇటు అధికారులు అటు కార్పొరేటర్ పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నాగలక్ష్మి నగర్ రహదారిపై గత కొంతకాలంగా డ్రైనేజీ లీకై వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను స్థానిక కార్పొరేటర్ దృష్టికి, జలమండలి అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన స్పందించడం లేదని దానితో ఆ దారి నుండి వెళ్లే వాహనదారులకు పాదాచారులకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చిన్నపిల్లలు స్కూలుకు వెళ్లే సమయంలో వాహనాలతో బురద నీళ్లు వాళ్ళపై పడడం జరుగుతుందని దానివల్ల ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయం అధికారులకు తెలిపిన స్పందించకపోవడం చాలా బాధాకరమైన స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక మల్లాపూర్ డివిజన్ సమస్యలకు నిలయంగా మారిందని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు తీర్చడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఈ సమస్యను వెంటనే తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం

- నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. సాయిచంద్‌కు కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి, బీఆర్ఎస్ పార్టీకి అందించిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ మలివిడత ఉద్యమంలో ఆటాపాటా తీసుకొచ్చిన చైతన్యం అంతాఇంతా కాదు. పాట లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదు. అయితే ఆ ఉద్యమానికే గొంతుకగా నిలిచిందో స్వరం. తెలంగాణ పల్లెలను ఏకం చేసి ఉద్యమం వైపు మళ్లించిన 'ధూం ధాం'లో గర్జించిందీ ఆ స్వరమే. పదునైన ఆ కంఠం ఓ ఉప్పెనగా మారి పరమశివున్నే ప్రశ్నించింది. గ్జజె కట్టి ఆడిపాడి.. ఢిల్లీ పీఠాన్నే కదిలించింది. ఆ స్వరం ఎవరిదో కాదు, మలి దశ ఉద్యమంలో నాలుగున్నర కోట్ల ప్రజల్లో ఉద్యమ కాంక్షను రగిలించిన సాయిచంద్‌ది. విద్యార్థి ఉద్యమమైనా, సామాజిక చైతన్య వేదిక అయినా, మలి దశ ఉద్యమమైనా.. వేదిక ఏదైనా సరే పాటే సాయిచంద్ ఆయుధం. ఆయన పాటందుకుంటే ప్రత్యర్థుల గుండెల్లో ప్రశ్నల సునామీ పుట్టేది. 'మేం చెప్పులు కుట్టనిదే మీ కాలు బయటకెళ్లదు.. మా డప్పులు లేనిది మీ శవం కాటికెళ్లదు.. ఎవ్వడు జెప్పిండుర మేం తక్కువ జాతోల్లం అని' అంటూ సమాజంలో జరుగుతున్న దురాచారాలపై ఆయుధం ఎక్కుపెట్టిన సాయిచంద్ సామాజిక చైతన్యాన్ని రగిలించారు. అంతేకాదు, 'రాతిబొమ్మల్లోన కొలువైన శివుడా రక్తబంధం విలువ నీకు తెలవదురా' అంటూ నాడు ఉద్యమంలో ఆయన పాడిన పాట యావత్ తెలంగాణను ఉద్యమం దిశగా నడిపించింది. నాడు ఉద్యమ రథసారథి కేసీఆర్ ఎక్కడికెళ్లినా అక్కడికి సాయిచంద్ వెళ్లేవారు. ధూం ధాంలో కాలికి గ్జజె కట్టి ఆడిపాడే సాయిచంద్ అందరిలో తన ఆటపాటతో ఉద్యమ కాంక్షను రగిలించేవారు. అతడు పాట పాడితే సబ్బండవర్గాలు లయబద్ధంగా ఆడేవి. అతడు గ్జజె కట్టి ఆడితే ముల్లోకాలు ఊగేవి. అతడి గొంతులో అంతటి మాధుర్యం ఉండేది. అతని ఆటలో ఎంతటి మహత్తు ఉందో తెలియదు కానీ, ఊరూవాడా సయ్యాటలాడేవి. ధూం ధాం, అలయ్ బలయ్.. వేదిక ఏదైనా ఉండనీ, అక్కడ సాయిచంద్ ఉండాల్సిందే. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తనదైన శైలిలో పాట ద్వారా ప్రజలకు చాటిచెప్పిన సాయిచంద్.. తెలంగాణ ఎందుకు రావాలో ఘంటాపథంగా వివరించేవారు. అసలు ఒక్క మాటలో చెప్పాలంటే నాటి ఉద్యమానికి పాటలతో ఊపిరులూదారు. తెలంగాణ సమాజాన్ని జాగృతపరిచారు. మహోన్నతమైన బాధ్యతను తలకెత్తుకొని గానమై గర్జించారు.

# బాబు గారూ.. మోదీ పిలక మీ చేతిలోనే ఉంది

- పోలవరం ప్రాజెక్టుపై శ్వేతపత్రం విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం
- పంతాలకు పట్టింపులకు పోయి రాజకీయ దాడులతో పోలవరంను నాశనం చేశారన్న షర్మిల
- మోదీ సర్కారు పోలవరంపై సవతి తల్లి ప్రేమ చూపిందన్న షర్మిల
- చంద్రబాబు ఇకనైనా పోలవరం పూర్తి చేయాలని డిమాండ్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మళ్లీ యాక్టివ్ అయ్యారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కడపలో ఘోర ఓటమి తర్వాత సైలెంట్ అయిన షర్మిల ఏపీ రాజకీయాలపై మళ్లీ స్పందించారు. అయితే ఈసారి పోలవరం ప్రాజెక్టు అంశం మీద వైఎస్ షర్మిల రియాక్టయ్యారు. ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. పోలవరం, అమరావతి అంశాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్టు నాశనమైందంటూ చంద్రబాబు నాయుడు శ్వేతపత్రం విడుదల చేయడం అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి కారణమైంది. చంద్రబాబు ఆరోపణలు, వైసీపీ నేతల కౌంటర్లతో ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు పోలవరం ట్రెండింగ్ టాపిక్?గా ఉంది. ఈ నేపథ్యంలో వైఎస్ షర్మిల పోలవరం ప్రాజెక్టు గురించి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్నట్లు పోలవరం విధ్వంసానికి అసలు కారకులు బీజేపీ, టీడీపి, వైసీపీ పార్టీలే. ప్రాజెక్ట్ కట్టి 28లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వడం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయమయితే పంతాలు పట్టింపులకు పోయి జీవనాడిపై ఇన్నాళ్లు జరిగింది రాజకీయ దాడి తప్ప మరోటి కాదు. విభజన సమయంలో పోలవరానికి కాంగ్రెస్ జాతీయ హెూదా ఇస్తే మోదీ సర్కార్ ఆ బాధ్యత విస్మరించి పదేళ్లు నిధులు ఇవ్వకుండా సవతి తల్లి ప్రేమ చూపింది. కేంద్రం కట్టాల్సిన ప్రాజెక్ట్‌ను తానే కడతానని చెప్పి పోలవరం, సోమవారం అంటూ హడావిడి తప్ప చంద్రబాబు మొదటి 5 ఏళ్లలో చేసింది శూన్యం". అంటూ షర్మిల ట్వీట్ చేశారు.అలాగే "రివర్స్ టెండరింగ్ పేరుతో జగన్ అంచనా వ్యయం పెంచాడే తప్ప ఎక్కడ వేసిన గొంగళి అక్కడే.10 వేల కోట్లతో కాంగ్రెస్ హయాంలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టుకు నిర్లక్ష్యం ఖరీదు అక్షరాల 76 వేల కోట్లు. ప్రాజెక్ట్ కట్టాలంటే మరో 5 ఏళ్లు పడుతుందని చెప్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గారు.. మోదీ పిలక మీ చేతుల్లోనే ఉంది. కేంద్రాన్ని శాసించే అధికారం మీ దగ్గరుంది కావున. పూర్తి స్థాయి నిధులు తెచ్చి,రాష్ట్రంపై ఆర్థిక భారం పడకుండా, పోలవరం పూర్తి చేయాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది" అంటూ షర్మిల ట్వీట్ చేశారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టును అంతర్జాతీయ నిపుణుల బృందం సందర్శించనుంది. ఆదివారం నుంచి 4 రోజుల పాటు అంతర్జాతీయ నిపుణుల బృందం పోలవరం ప్రాజెక్టును పరిశీలించనుంది. కాఫర్ డ్యామ్‌లు, డయాఫ్రమ్ వాల్‌ను పరిశీలించి పనుల పురోగతిపై నివేదిక ఇవ్వనుంది. డయాఫ్రం వాల్‌కు మరమ్మతులు చేయాలా లేదా కొత్తది కట్టాలా అనే దానిపై సూచనలు చేయనుంది. అలాగే కాఫర్ డ్యామ్‌లు, గైడ్‌బండ్‌ల పరిస్థితిపైనా అంతర్జాతీయ నిపుణుల బృందం సూచనలు చేయనుంది.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588